These Books are printed and distributed free of cost by the :

WILLIAM BRANHAM GOOD NEWS SOCIETY
Glady's Dauch Memorial Building
PB. No. 5304
No. 13, Subbarayan Nagar I Street,
Kodambakkam, Chennai - 600 024. S.INDIA.
Phone : 2473 0634
Visit us at www.wbgns.org

**TELUGU**

# The Spoken Word

By

**WILLIAM MARRION BRANHAM**

## శత్రువుయొక్క గవినిని స్వాధీనపరచుకొనుట

(POSSESSING THE ENEMY'S GATES)

**నవంబరు 8, 1959**
**జెఫర్‌సన్‌విల్, ఆమెరికా**

పలుకబడిన మాటయే మూల విత్తనము

యొక్క నామములో, ప్రతి వ్యాధీ, ప్రతి రోగమూ, ప్రతి బాధా ఆ జనులను విడిచిపెట్టును గాక. ఆమేన్.

140. ఇప్పుడు, అబ్రహాము సంతానమా, మీరు ఆ రాజవంశమై యున్నారు; మీరే ఆ వాగ్దానము. దేవునియొక్క కృప మరియు సహాయము చేత, మీలో ఎంతమంది మీ చేతినెత్తి, ''నేనడిగినది నేను పొందుకున్నా''నని చెప్పగలరు. మీకు కృతజ్ఞతలు. అంతే. వాగ్దానమున్నది అందుకొరకే. మిమ్మల్ని రక్షించిన యేసు క్రీస్తు ద్వారా మీరు సమస్తమునకూ వారసులగుట కొరకే ఆ వాగ్దానమియ్యబడినది. ఆయన నిన్ను పాపమునుండి రక్షించెను; ఆయన నిన్ను వ్యాధినుండి రక్షించెను; ఆయన నిన్ను మరణమునుండి రక్షించెను; ఆయన నిన్ను నరకము నుండి రక్షించెను; ఆయన నిన్ను సమాధినుండి రక్షించెను.

141. ''కాని బ్రాన్హాం సహోదరుడా, మనమందరమూ సమాధిలోనికి వెళ్ళుచున్నా''మని నీవందువు. కాని ఆ సమాధి మనల్ని పట్టియుంచజాలదు. ఆయన కూడా దానిలోనికి వెళ్ళెను, కాని అది ఆయనను పట్టియుంచలేకపోయెను. నిశ్చయంగా అది ఆయనను పట్టియుంచజాలదు.

142. ''సరే బ్రాన్హాం సహోదరుడా, నేను ఎంతగానో శోధించబడుచున్నాను,'' ఆయన కూడా శోధించబడెను. అయితే శోధననుండి ఆయన నిన్ను రక్షించెను.

143. ''మమ్ములను శోధనలోనికి నడిపించక, దుష్టనినుండి మమ్ము విడిపించుము.'' ఆయన దానిని చేసియుండెను. అదంతా మీది. యేసు క్రీస్తు ద్వారా ప్రతీదీ మీది. ప్రతి దానినీ ఆయన మీకు ఉచితంగా యిచ్చుచున్నాడు. దానికి ఎలాంటి చెల్లింపుగానీ మరేదీ లేదు. సరిగ్గా యిప్పుడే అది నీది. దీనిని బట్టి నీవు సంతోషించుట లేదా? ఆయనను బట్టి నీవు ఆనందించుట లేదా? దేవునికి కృతజ్ఞతలు.

144. యిప్పుడు, ఈ రాత్రి ఆరాధనలు ఉండును; అది ఈ రాత్రి ఏడూ-ముప్పైకి. మీకు కాపరి చేత చెప్పిస్తాను. రండి, అలా వచ్చెయ్యండి. యిప్పుడు, వచ్చే ఆదివారం ఉదయం, టేబర్నికల్‌యొద్ద, లేక ఎక్కడైనా, రోగుల కొరకు ప్రార్థించుటకు నేను తిరిగి వచ్చెదను.

138. మీరందరూ మీ హృదయమంతటితో నమ్ముచున్నారా? మీలో ప్రతిఒక్కరూ నమ్ముచున్నారా? అబ్రహాముయొక్క సంతతి గవినిని స్వాధీనపరచుకొనును, శత్రువుయొక్క గవినిని. యేసు క్రీస్తు ద్వారా మీరు అబ్రహాముయొక్క సంతతియేనా? మీరయినట్లైతే, మీ చేతులు పైకెత్తండి. మరియు మీ చేతులు మీ పొరుగువారిపై ఉంచండి, మీ పొరుగు వారిపై, ఒకరిపై ఒకరు. ఒకరిపై ఒకరు మీ చేతులనుంచండి. యిప్పుడు ఆ గవినిని స్వాధీనపరచుకొనండి; అది మీది. అది మీకు చెందినది. విశ్వాసముతో కూడిన ప్రార్థన రోగులను రక్షించును; దేవుడు వారిని పైకి లేపును. సరే, మీ సొంత పద్ధతిలో ప్రార్థించండి. మీ సంఘములో మీరు చేయునట్లుగా ప్రార్థించండి. మీతో ఉన్న జనుల కొరకు ప్రార్థించండి. కేవలం ఒకరిపై ఒకరు మీ చేతులను ఉంచి ప్రార్థించండి.

139. ప్రభువైన యేసూ, ఆ రాజ సంతానముయొక్క గొప్ప సర్వశక్తివంతమైన నామములో మేము వచ్చుచున్నాము, నీవు గొర్రెపిల్లను ఏర్పరచిన పర్వతము మీద అతనికి వాగ్దానము చేసిన ఆ అబ్రహాముయొక్క సంతానము నామములో; మరియు ఆ అరణ్యములో నీవు గొర్రెపిల్లనుంచితివి, ఒక మర్మయుక్తమైన సంగతి, నిన్న నీవు ఆ ఉడుతలను ఉంచినట్లుగానే. ఓ ప్రభువా, నీవు శక్తిని, ఒక విశ్వాసమును పంపించి, ప్రతి బీజముగా... అని నేను ప్రార్థిస్తున్నాను. వారు చేయుదురని నాకు తెలుసు ప్రభువా, ఎందుకంటే, ''అబ్రహాము యొక్క సంతతి...'' అని నీవు చెప్పావు. మరియు ఆ సంతతి కాకయే ఆ సంతతిగా నటించుచున్న వారెవరైనా యిక్కడ ఉన్నట్లయితే, వారి ఉద్దేశ్యమును, లేక వారి నటనను క్షమించండి; మరియు సజీవ విశ్వాసముతో పరిశుద్ధాత్మ యిప్పుడే వారి ఆత్మను మండించును గాక. పరిశుద్ధాత్మ ప్రతి హృదయములోనికీ చొచ్చుకెళ్ళి యిక్కడున్న ప్రతిఒక్కరినీ స్వస్థపరచును గాక. వారు ఒకరిపై ఒకరు తమ చేతులనుంచారు. ఆ రాజ సంతానము చెప్పెను, ''విశ్వసించువారిని ఈ సూచనలు వెంబడించును. వారు రోగులపై చేతులుంచిన యెడల వారు స్వస్థత నొందుదురు.'' మరియు ఆ వాగ్దానము చేసిన వాడు సరిగ్గా యిప్పుడే, తానిక్కడ ఉన్నానని కనబరుచుకొనుచూ ఉన్నాడు. మరియు తమ చేతులను ఒకరిపై ఒకరు ఉంచిన ఆ సంతతి అక్కడున్నది. ''నమ్మువారిని ఈ సూచకక్రియలు వెంబడించును.''

పరిశుద్ధాత్మ వారి చేతుల గుండా, వారి హృదయములలోనికీ, వారి శరీరములలోనికీ దూసుకెళ్ళి దైవీక సన్నిధిలో ఉన్న ప్రతిఒక్కరినీ స్వస్థపరచును గాక. ప్రభువా దానిని అనుగ్రహించండి. నేను ఆ దెయ్యమును (అపవాదిని) గద్దించుచున్నాను; అవిశ్వాస మంతటినీ నేను గద్దించుచున్నాను; ప్రతి దురాత్మనీ నేను గద్దించుచున్నాను; ప్రతి వేషధారినీ నేను గద్దించుచున్నాను; దేవుని వాక్యమునకు విరోధముగా ఉన్న ప్రతి దానినీ నేను గద్దించుచున్నాను. మరియు సరిగ్గా యిప్పుడే విశ్వాసము ద్వారా, ప్రజలయొక్క హృదయములలో, పరిశుద్ధాత్మ తన స్థానమును తీసికొనును గాక. మరియు యేసు క్రీస్తు

# శత్రువుయొక్క గవినిని స్వాధీనపరచుకొనుట

## (POSSESSING THE ENEMY'S GATES)

విల్లియం మారియన్ బ్రాన్హాం

# శత్రువుయొక్క గవినిని స్వాధీనపరచుకొనుట

(Possessing The Enemy's Gates)

**సహోదరుడు విల్లియం మారియన్ బ్రాన్హాంగారి ద్వారా జెఫర్సన్‌విల్, అమెరికానందు నవంబరు 8వ తేది, 1959 సంవత్సరము ఆంగ్లములో ప్రసంగించబడిన ఈ వర్తమానము తెలుగు భాషలోనికి తర్జుమా చేయబడి ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.**

These Books are printed and distributed free of cost by the:

**WILLIAM BRANHAM GOOD NEWS SOCIETY**
Glady's Dauch Memorial Building,
Post Box No. 5304
No. 13, Dr. Subbarayan Nagar I Street,
Kodambakkam, Chennai - 600 024, South India.
Phone : 044-2473 0634
Web : www.wbgns.org



మీరిద్దరూ యింటికి వెళ్ళి చక్కగా ఉండగలరు. తిరిగి మీ యింటికి వెళ్ళండి. నీవు నన్ను వినుచున్నావు, నీవు ఆరోగ్యంగా ఉన్నావు. మరియు నీవు మామూలుగా ఉంటావు.

130. నీ హృదయమంతటితో నీవు నమ్ముచున్నావా? కేవలం దేవునియందు నమ్మకముంచుము; నమ్ముము.

131. ఆ పాత అర్థ్రయిటిస్ (Arthritis) మరియు అలాంటిదంతా చాలా చెడ్డ సంగతి. దేవుడు నిన్ను స్వస్థపరచునని నీవు నమ్ముచున్నావా? అయితే తిన్నగా అక్కడినుండి క్రిందికి నడుచుకుంటూ వెళ్ళు; ''ప్రియమైన యేసు ప్రభువా, నీకు కృతజ్ఞత'' అనుచూ ఆయన నామమును స్తుతిస్తూ, యింటికి వెళ్ళు. దానిని నేనంత తొందరగా పట్టుకోవడానికి కారణం, ఈ స్త్రీ కూడా అదే అర్థ్రయిటిస్ కలిగియుండుట. మరియు దేవుడు నిన్ను స్వస్థపరచునని నీవు నమ్ముచున్నావా? సరేనయ్యా, అయితే, తిన్నగా అక్కడినుండి క్రిందికి నడుచుకెళ్ళి, ''ప్రభువైన యేసూ, కృతజ్ఞతలు,'' అని చెప్పి యింటికి వెళ్ళు.

132. సరే, సహోదరీ, అలా తిరిగి వెనక్కి వెళ్ళు, మరియు నీ మోకాళ్ళ గట్టిదనం... అని నమ్ముము... ? ... మరియు నీ గుండె సమస్యా మొదలైనవి, కేవలం తిరిగి వెనక్కి యింటికి వెళ్ళుము, మరియు, ''ప్రభువైన యేసూ, నీకు కృతజ్ఞత''అని చెప్పి బాగుపడుము. నీలో ఉన్న సమస్తముతో నమ్ముము.

133. మీరు నమ్ముచున్నారా? ఆ వెలుపటి సంగతేంటి, మీ జనంలో కొందరు, మీరు నమ్ముచున్నారా?

134. అక్కడ కూర్చొనియున్న నల్ల తలగల మూర్ఛరోగము గల చిన్న స్త్రీ, దేవుడు నిన్ను బాగుపరచునని నీవు నమ్ముచున్నావా? దానిని నీవు స్వీకరించుచున్నావా? సరే, నీవు స్వీకరించినట్లైతే, ఆయన అది చేయును.

135. ఇక్కడ ఒక బోధకుడు కూర్చొనియున్నాడు. దేవునితో మరింత దగ్గరగా నడవగోరుచున్నాడు, అయ్యా, నీవు కోరుట లేదా? దేవుడు నీ కొరకు అది చేయునని నీవు నమ్ముచున్నావా? నీ చేతిని పైకెత్తి, ''నేను దానిని స్వీకరించుచున్నా''నని చెప్పు, ఉహూ–హు.

136. యిక్కడ కూర్చొని తన చేతిని క్రిందికి విసిరిన ఈ స్త్రీ; ఆమెతనకున్న ఒక ఆధ్యాత్మిక సమస్య గురించి ఆలోచిస్తున్నది. అది నిజం.

137. యిక్కడొక చిన్న స్త్రీ తాను బిడ్డను కందునా లేదా అని ఆలోచించుచున్నది. అది నిజం. నీవు కూటములలో ఒకదానిలో ఉంటివి. మరియు బిడ్డను కందువని దేవుని ద్వారా నేను నీకు వాగ్దానము చేసితిని. నేను చేయలేదా? సరే, అయితే యింటికి వెళ్ళి దానిని పొందుము. యిక ఎంతమాత్రమూ దానిని గురించి చింతించవద్దు.

పేరు మిలికెన్. తిరిగి వెళ్ళు, తిరిగి యింటికి వెళ్ళి; స్వస్థపడు. ప్రభువు నిన్ను దీవించగా నీవు స్వస్థపరచబడుదువు, నీవునూ, నీ భార్యయూ. దేవుడు నిన్ను దీవించును గాక.

అయ్యా, రమ్ము. నీవు నమ్ముచున్నావా? కేవలం నమ్ముము; సందేహించవద్దు.

124. ఇప్పుడు శ్రద్ధగా ఉండండి, యిప్పుడు ప్రతిఒక్కరూ నిజంగా శ్రద్ధగా ఉండండి, మాట్లాడవద్దు. చూడండి, పరిశుద్ధాత్మ ఎంతో దీనమైనది. అది ఎందరికి తెలుసు. నిజంగా చాలా సున్నితము, పరిశుద్ధాత్మ. (చూశారా?), ఏ చిన్న ఆటంకమైనా ఆయనను యిబ్బంది పెట్టును.

125. డాక్టర్లు లెక్క ప్రకారం, నీవిప్పుడే గుండె సమస్యతో మరణించవలసియున్నది. అది నిజం. శ్రీ మోస్లే, నీవు షికాగో నుండి యిక్కడికి వచ్చావు. నీ పేరుయొక్క మొదటి భాగం థియెడోర్. నీవు దేవుని నమ్ముచున్నావా? అయితే యింటికెళ్ళి జీవించు, మరియు యేసు క్రీస్తు నామములో చక్కబడు. దేవుడు నిన్ను దీవించును గాక.

126. నీవు దేవుని నమ్ముచున్నావా? నీ కాలిలో ఒక పరిస్థితి వల్ల నీవు బాధపడుచున్నావు. నీవు కూడా ఊరి బయటిదానివే. నీవు కెంటకీలోని ఓవెన్స్‌బరో నుండి వచ్చావు. నీ పేరు శ్రీమతి ల్యాంబ్. తిరిగి యింటికి వెళ్ళి చక్కబడుము.

127. సరిగ్గా అక్కడే కూర్చొనియున్న ఆ స్త్రీ, కూడా ఓవెన్స్‌బరో నుండి వచ్చినదే, ఆమెకు రొమ్మునందు యిక్కడ చీము పట్టిన ఒక వాపు ఉన్నది, రేపు దానిపై శస్త్రచికిత్స జరుగవలసియున్నది. వెళ్ళు, విశ్వసించి జీవించుము.

128. అయ్యా మీరు నమ్ముచున్నారా? మనమొకరికొకరం అపరిచితులం. నీ పేరు శ్రీ గిల్మోర్. అది నిజం. నీవు ఆ గొప్ప చర్చ్ ఆఫ్ గాడ్ ఉద్యమం ఉన్న ఇండియానాలోని ఆండర్‌సన్ నుండి వచ్చావు. అది నిజం. పాక్షికంగా వ్యాధిగ్రస్తయైన నీ కుమార్తె కొరకు నీవిక్కడ నిలబడ్డావు. ఆమె పాక్షికంగా పక్షవాతం పాలైయ్యింది. నీవు నమ్ముచున్నావా? అయితే యింటికెళ్ళి నీవు నమ్మిన విధంగా ఆమెను కనుగొనుము. సరే. దేవుడు నిన్ను దీవించును గాక. విశ్వాసము కలిగియుండుము; దీనిని నమ్ముము.

129. అయ్యా, నీ హృదయమంతటితో నీవు నమ్ముచున్నావా? నీవు ఇండియానా పోలీస్ నుండి వచ్చావు. నీవు సువార్తయొక్క పరిచారకుడవు. ఆమె నీ భార్య; ఆమె కూడా బాధపడుచున్నది. ఆమెకు అన్ననాహికలో అన్ననాహిక సమస్య ఉన్నది. డాక్టరు... గుండె సమస్య ఉన్నది, కొంచెం వణుకుతో కూడిన భయం. ఆమెకు తన... యందు చెవుడు ఉన్నదని నేను చూస్తున్నాను. ఇటు రమ్ము. నీకు కృతజ్ఞతలు. ఓ చెవిటి ఆత్మా, ఈ స్త్రీనుండి బయటికి రమ్మని సజీవ దేవుని ద్వారా యేసు క్రీస్తు నామంలో నేను నిన్ను ఆజ్ఞాపించుచున్నాను. యిప్పుడు నేను మాట్లాడునది నీకు మామూలుగా వినపడుచున్నదా.

# శత్రువుయొక్క గవినిని స్వాధీనపరచుకొనుట

## (POSSESSING THE ENEMY'S GATES)

**నవంబరు 8, 1959**
**జెఫర్‌సన్‌విల్, ఆమెరికా**

అందరికీ శుభోదయం. "వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్థించుటకై ఈ ఉదయం మరలా టెబర్నికల్ యొద్ద ఉండుట వలన సంతోషము. ఇది సాధారణంగా... ప్రార్థన కొరకు వివిధ స్థలాలనుంచి వచ్చిన వారికోసం ప్రార్థించుటకై వీలయినంత తరచుగా లోనికి వచ్చుటకు మేము ప్రయత్నించెదము.

యింకా, యిప్పుడు అతి త్వరలో మేము కాలిఫోర్నియా మరియు పశ్చిమ తీరములోని కూటముల కొరకు బయలుదేరుతాము. పరలోకపు దేవుడు మా యెడల కనికరముగలవాడై అక్కడ మాకు గొప్ప ఆరాధనలను యిచ్చునట్లు మీ ప్రార్థనలను మేము నిశ్చయంగా కోరుచున్నాము.

నిన్ననే వచ్చాను, లేదా నిన్నటి రాత్రి, ఆలశ్యంగా. మరియు నిన్న ఒక... సరే, నిన్న మరియు మొన్న నా జీవితంలోని గొప్ప ముఖ్యమైన దినములలో ఒకటి. అక్కడ... ఈ భవనంలో ఉన్నవారిలో నిన్న ప్రభువు క్రిందికి వచ్చుటకు సాక్షులుగా ఉన్నవారు, కనీసం యిద్దరు లేక ముగ్గురిని నేనెరుగుదును. మరియు ఒక గొప్ప అద్భుతమైన సంగతి జరిగినది; ఈ ఉదయం అది మీకు చెప్పుటకు నాకు సమయం లేదు; అయితే వచ్చే ఆదివారం ఉదయం మేము బయలుదేరుటకు ముందు మీకు చెప్పుటకు వర్తమానములో నాకు సమయముండవచ్చును.

దేవుని చిత్తమైతే, కనీసం వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్థించుటకై ఆదివారం నేను వచ్చెదను. సాధ్యమయితే, శాన్‌హోజే, కాలిఫోర్నియాలో జరుగు శాన్‌హోజే కూటమికి, దాదాపు మధ్యాహ్నం మేము బయలుదేరవచ్చును.

1. పశ్చిమ తీరంలో మీ జనులెవరైనా ఉన్నట్లయితే, – అది... నేనెంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆ ఘడియ యిదే కావచ్చునని మేము నమ్ముచున్నాము, నా పరిచర్యలో రాబోవు ఆ మార్పు. మరియు అది ఎంతో సమీపముగా ఉన్నది. అది నిన్న జరుగబోవు చున్నదని నేననుకున్నాను. యిక అది యిప్పుడే జరుగునని నేను నమ్ముచున్నాను. మరియు యిప్పటి వరకూ మనము చూసిన లేక విన్న వాటికన్నిటికీ అది అతీతంగా ఉండును. స్నేహితుడా, యిప్పుడు నీవు గుర్తుంచుకో, అది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుగా ఉన్నది.

అందుచేత ఏ క్షణమైనా అది రావచ్చునని మనము ఎదురుచూచుచున్నాము. యింకా మనం... యిప్పుడు ఈ కూటమిని వారు జాతర జరుగు మైదానంలో నిర్వహించుచున్నారు. అది నిజమని నేను నమ్ముచున్నాను, కదా జీన్? కాలిఫోర్నియాలోని శాన్ హోజేలో జాతర మైదానంలో మరియు అది పది రోజుల కూటమి 20 నుండి 29 వరకూ, శాన్ హోజేలో.

యిప్పుడు మమ్మల్ని జ్ఞాపకం చేసికొని మా కొరకు ప్రార్థించుచూ ఉండండి. యిప్పుడు, వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్థించు మరియు వాక్యమును తీసికొని వచ్చు పరిచర్యలు మొదలుపెట్టబోవుచున్నాము గనుక, మనము సమయమునకు బయటికి వెళ్ళినట్లయితే, మనకు దాదాపు గంటన్నర వ్యవధి ఉన్నది. ఈ ఉదయం మాట్లాడుట కొరకు లేఖనములోని ఒక భాగమును, బైబిల్ నుంచి రెండు చోట్లను ఎన్నుకొన్నాను. కాని మనము మాట్లాడుటకు ముందుగా, ప్రార్థన నిమిత్తమై ఒక క్షణం తలలు వంచుదాం.

2. అత్యంత దయామయుడవైన దేవా, అయోగ్యులైన పిల్లలుగా; దీనంగా, ఈ ఉదయం మేము మీ కృపా సింహాసనమును సమీపించుచున్నాము; అయితే మాకు యివ్వబడిన పరిశుద్ధాత్మ ద్వారానూ, మరియు మాతో నిత్యమూ ఉండు ఆయన సన్నిధి ద్వారానూ, దేవుని యెడల కల్తీలేని విశ్వాసముతో వచ్చుచున్నాము. మరియు మేము దీనంగా వచ్చి ఆయన నామంలో ఏది అడిగినా మా అభ్యర్థన మాకు అనుగ్రహించబడునని ప్రభువైన యేసు చేసిన వాగ్దానము ద్వారా వచ్చుచున్నాము. అందువల్ల మేము మా సొంత యోగ్యతల వైపు వెనక్కి చూచుట లేదు, ఎందుకంటే మాకలాంటి వేమీ లేవు; అయితే దేవునియొక్క కుమారుని ద్వారా, కృప మాకు ఉచితంగా యివ్వబడిన కల్వరియొక్క యోగ్యతల వైపు చూచుచున్నాము. యోగ్యత లేని జనమైన మమ్ములను, దేవునికి ఎంతో సమీపముగా తీసుకొని వచ్చుటకు, ఏకంగా ఆయనతో సంబంధం కలిగియుండునట్లు చేయుటకు, ఆయన కృప ద్వారా కల్వరియొద్ద ఆయన మాకొరకు చేసిన దానిని గురించి తలంచినప్పుడు, మా కంఠములనుండి జారు కన్నీటిని మేము పట్టి ఉంచలేము. యిప్పుడు మేము ఆయనకు కుమారులము, కుమార్తెలమై యున్నాము.

3. ప్రభువా, మమ్మల్ని మేము సమర్పించుకొనుట కొరకూ, పరిచర్య కొరకూ, మా పాపములను ఒప్పుకొనుట కొరకూ, యింకా – యింకా, దివ్యమైన ఆరాధనలో ఈ చిన్న కప్పు క్రిందికి మేము వచ్చుచున్నాము. వేల సంవత్సరాలుగా ఎదురుచూడబడిన ఆ గొప్ప సంఘటన కొరకు, అనుదినమూ మేము మా హృదయములను సిద్ధపరచుకొనునట్లు, మీరు మాతో ఉండి, మా రాకడయొక్క సామీప్యమును గూర్చిన లోపలి విషయాలను చూసే దృష్టిని (insight) మాకు యిస్తారని మేము నమ్ముచున్నాము. నిజంగా ప్రకృతి యావత్తూ విడుదల కొరకు మూలుగుచూ, ఏడ్చుచున్నది. మరియు ప్రభువా, మా యందున్న మా ఆత్మలు, యిది మా యిల్లు కాదనీ, మేము యాత్రికులమూ మరియు



ఎల్లప్పుడూ ఉండినట్లే, మెస్సీయ్యా ఆత్మ ఈ రోజు సరిగ్గా ఆయన సంఘములో జీవించి యున్నదని మీరు నమ్ముచున్నారా? సరే.

121. యిప్పుడు, శ్రోతలలో ఉండి ప్రార్థనా కార్డులేనివారు, మీరు యిటు వైపు చూసి, ''ప్రభువా... '', అనండి. శ్రోతలయొద్ద ప్రార్థనాకార్డులు ఏలాగూ లేవు, వారిక్కడ నాయొద్ద నిలబడియున్నారు. శ్రోతలలో ఉన్న మీరు, ''ప్రభువా, నన్ను తాకుము,'' అనండి. ఏం జరుగుతుందో కనుగొనండి. ఏం జరుగుతుందో మనం చూద్దాం.

122. అయ్యా, యిప్పుడు, మీకు సహాయము చేయుటకు లోకములో ఒక మార్గమున్నట్లైతే, అది నేను చేయుదును. చూడండి, నేను కేవలం... యిక్కడ మేం కేవలం అపరిచితులం, మరియు –– నేను మొట్టమొదటిసారిగా నిన్ను ఎదుర్కొంటున్నాను. అయితే ఒక సేవకుడిగా, సత్యము చెప్పి యేసు క్రీస్తుయొక్క సాక్షిగా యుండవల్సిన బాధ్యత నాకున్నది. యిప్పుడు, మీరు నాకు ఏమీ చెప్పవద్దని నేను కోరుచున్నాను. ఆయనను అది చేయనిచ్చి, కేవలం అది నిజమా కాదా యని మీరు నాకు బదులిచ్చిన యెడల చాలునని నేను కోరుచున్నాను. క్రీస్తులో ఉన్న దేవుడైన యేసుయొక్క శరీరము ద్వారా ఆయన చేసిన క్రియను అదే విధంగా, ఈ వేదికయొద్ద ఈ శరీరము ద్వారా చేసినట్లైతే... ''నా యందున్న తండ్రి నాకు కనపరచుపరకూ నేనేమీ చేయను. నేనేమి చేయవలెనో ఆయన నాకు చెప్పు''నని యేసు చెప్పెను. కావున ఆ స్త్రీకి చెప్పినది యేసు కాదు; ఆయన యందున్న తండ్రి ఆ స్త్రీకి చెప్పెను. సీమోను పేతురు ఎవరనేది ఎరిగినది యేసు కాదు; ఆయన యందు నివసించుచున్న తండ్రి సీమోను పేతురు ఎవరనేది ఎరిగి యుండెను. అదీ సంగతి (చూశారా?); అది విషయం.

123. యిప్పుడు నేను నీకు చెప్పగలను, నీవొక క్రైస్తవుడివి, అవునయ్యా, ఎందుకంటే చెప్పగా చలించుచున్న (Vibrating) ఆహ్వానించు ఆత్మ నీ యొద్ద ఉన్నది. మరియు అతడొక విశ్వాసి, అతడొక క్రైస్తవుడు. నీకు కడుపులో బాధను కలుగచేయు ఒక భయము వలన నీవు బాధపడుచున్నావు. అది నిజమేనా? చూశారా? యిప్పుడది ఖచ్చితం. అదెలా? అది నాకు ఎలా తెలియును? ఎన్నటికైనా నేను దానినెలా తెలిసికొనగలను? ముందెన్నడూ మేము ఒకరినొకరం చూసియుండలేదు. అది నిజం, కాదా? నీ గురించి వేరే ఏదైనా ఆయన నీకు చెప్పవచ్చును. నేను మీకు చెప్తాను; యిక్కడ ఏదో ఒకటున్నది. నేను నీ ప్రక్కన ఒక స్త్రీని చూచుచున్నాను. ఆమె నీతో ఉన్నది; అది నీ భార్య. ఆమె కూడా ఒక సహాయముయొక్క అవసరము కలిగియున్నది. అవునయ్యా. నీ భార్య సమస్య ఏమిటో దేవుడు నాకు చెప్పగలడని నీవు నమ్ముచున్నావా? సరేనయ్యా. ఆమెకు గుండె సమస్య ఉన్నది, సంక్షిప్తతలు. అది నిజం, కాదా? భయం కూడా? అవునయ్యా. యిప్పుడు, నీవు ఈ పట్టణపు వాడివి కాదు; నీవు తిరిగి యింటికి వెళ్ళేటప్పుడు, ఈ మార్గము గుండా సిన్సినాటీకి వెళ్ళు. అది నిజం. నీవు ఓహైయోలోని సిన్సినాటీ నుండి వచ్చావు. నీ

ఇస్సాకును చంపుటకు కత్తిని బయటికి తీసినప్పుడు ఏమి జరుగనైయుండెనో అబ్రహాముసకు తెలియదు, కాని దేవుడతనికి వాగ్దానము చేసెను. అది దానిని స్థిరపరచును.

117. యిప్పుడు, యిక్కడ ఒక మనుష్యుడు నా యొద్ద నిలబడియున్నాడు, అతడిని నేనెన్నడూ చూడలేదు, అతని గురించి ఏమీ తెలియదు. మేము ఒకరికొకరం అపరిచితులం. మేము ఒకరినొకరు ఎరుగము. దేవుడు మా యిద్దరినీ ఎరుగును. యిప్పుడు, ఒక దివ్యమైన వరము చేత, కేవలం ఒక వరము చేత... యిప్పుడు, ఆ వరములు మీయందు జన్మించును, జగత్పునాది వేయక మునుపు దేవుడు ముందుగా ఏర్పరచెను. అది ఎంతమందికి తెలుసు? కావున నేను ''వరమును తీసికొనుటలాంటి దేమీ లేదు; దేవుడు దానిని ఎన్నుకొనెను, అంతే. నేనెన్నడూ దానిని ఎన్నుకోలేదు; ఆయన దానిని ఎన్నుకొనెను. చూశారా? పాత నిబంధనలోని ప్రవక్తలూ, మరియు వివిధ ప్రజల వలె, వారు దానిని చేయుటకు ముందుగా ఏర్పరచబడిరి, యిది చేయుటకు.

118. ఇప్పుడు, ఈ మనుష్యుడు రోగియైతే, నేనతనిని స్వస్థపరచలేను. ఒకవేళ అతడు అవసరం కలిగియున్నట్లైతే, నేనతనికి సహాయం చేయగలనా లేదా అనేది, అతనికి ఏమి అవసరం అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ అది నేను చేయగల్గిన చిన్న సహాయమేదైనా అయితే, ఏం, నేను దానిని సంతోషంగా చేయుదును. బహుశా అతనికి కోపం యుండివుండవచ్చు. బహుశా, అతడు క్రైస్తవుడు కూడా కాకపోవచ్చు. బహుశా అతడు క్రైస్తవుడు కావచ్చు. బహుశా అతడు వేషధారి కావచ్చు. నాకు తెలియదు. బహుశా అతడు తనను తాను ఏదో ఒకటిగా కనపరచుకొనుటకై, లోనికి జారివచ్చిన రహస్య చొరబాటుదారుడై యుండవచ్చు, ఏం జరుగుతుందో గమనించండి (చూశారా?), కేవలం ఏం జరుగుతుందో చూడండి. చూశారా? నాకు తెలియదు.

119. కాని, కాని, చూడండి, మీరిక్కడ నిలబడండి, దేవుడు ఒక వాగ్దానము చేసెననీ, మరియు దేవుడు తన వాగ్దానమును నిలుపుకొనునని యెరిగి, అప్పుడు మీరు ఖచ్చితంగా (మూల భాషలో = perfectly - పరిపూర్ణంగా) నిలబడగల్గుతారు. సరిగ్గా యిప్పుడే ఈ జనుల మధ్య దేవుడు తన వాగ్దానము నిలబెట్టుకొనినట్లైతే, ఈ వెలుపట, ఆ బయట కూర్చొనియున్న ఎంతమంది మీ హృదయమంతటితో దీనిని నమ్మబోవుచున్నారు, మీ హృదయమంతటితో దీనిని నమ్మబోవుచున్నారా? అయితే మీరు కేవలం నమ్మండి.

120. ఇప్పుడు, మనం చూద్దాం, మనమొక లేఖనమును తీసికొందాం. ఇప్పుడు సీమోను పేతురు ప్రభువైన యేసు నొద్దకు వచ్చెను. మరియు ప్రభువైన యేసు నొద్దకు వచ్చిన పిమ్మట, అతడెవరో ప్రభువైన యేసు అతడికి చెప్పెను; మరియు అతని జీవితమును గూర్చిన సంగతులను అతనికి చెప్పెను. సరే, అదే యేసు ఈ రోజు జీవించుచున్నాడు. ఆయన... ఆయన మృతులనుండి లేచెనని మీరు నమ్ముచున్నారా? అది



అన్యులనునీ ఎడతెగక ఒప్పుకొనుచున్నవి; అయితే దేవుడు నిర్మాతగానూ మరియు కర్తగానూ ఉన్న ఒక పట్టణమును మేము వెదుకుచున్నాము. రానైయున్న ఆ గొప్ప సమయము కొరకు మేము కనిపెట్టుచున్నాము.

4. ప్రభువా, ఈ కూడికలలో మేము యిక్కడ కూడుకున్నప్పుడు, రోగులూ మరియు వ్యాధిగ్రస్తులైన మీ బిడ్డల గురించి ప్రార్థించుటకై శ్రద్ధవహించుదుము. యింకా మా మధ్య ఉన్న రోగములనూ మరియు వ్యాధులనూ స్వస్థపరచుటకై, చాలా ప్రత్యేకమైన ఒక రీతిలో మమ్ములను మీరు సంధించమని అడుగుచున్నాము. మరియు ప్రభువా, నిన్న, సరిగ్గా సూర్యోదయము తర్వాత, మీతో జరిగిన సమావేశంలో, యింతకు ముందు నేను చెప్పుచున్న వాగ్దానము అదే కావచ్చు; ఎలా మీరు దానిని మరలా – మరలా స్థిరపరచారో కదా. మరియు ఆ ఘడియ చాలా సమీపముగా ఉన్నదని మేమనుకుంటున్నాము. ప్రభువా, మీ జనులయెడల మరింత కృపామయముగా ఉండునట్లు, ఈ పరిచర్యను మీరు మార్చే రోజు, అది ఈ రోజే అగును గాక.

5. మరియు, తండ్రివైన దేవా, యిప్పుడు మేము యిక్కడున్న వీరికొరకు మాత్రమే ప్రార్థించుట లేదు గాని, ఆత్మీయముగానూ మరియు శారీరకముగానూ అవసరత కలిగియుండి, లోకమందంతటా వ్యాపించి ఉన్నవారికోసము ప్రార్థించుచున్నాము. ఓ ప్రభువా, వారి హృదయ వాంఛలను నీవు వారికి అనుగ్రహించుము, ఏలయనగా ఈ దినములలో నీ బిడ్డలు పోరాడుచున్నారు. శత్రువుయొక్క అణచివేత చాలా బలముగా ఉన్నది, కాని నీవు అంతకంటే బలవంతుడవు. ఏలయనగా, ''మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు,'' అని వ్రాయబడియున్నది. మరియు దీనిద్వారా మేము జయించెదము. నీ వ్రాయబడిన వాక్యము ద్వారా మాతో మాట్లాడుము. మరియు ఈ ఉదయం మేము వెళ్ళునప్పుడు, ఎమ్మాయి నుంచి వెళ్ళినవారివలె, ''ఆయన త్రోవలో మనతో మాట్లాడుచుండగా మన హృదయములు మనలో మండ లేదా,'' అందుము గాక. వాగ్దానము చేసిన యేసుయొక్క నామములో మేము దీనిని అడుగుచున్నాము. ఆమేన్.

6. యిప్పుడు నేను ఆదికాండము లోని రెండు చోట్లనుండి చదువుచున్నాను; వాటిలో ఒకటి 24వ అధ్యాయములో ఉన్నది; 56వ వచనము మొదలుకొని యీలాగు ఉన్నది:

**అప్పుడతడు – యెహోవా నా ప్రయాణమును సఫలము చేసెను గనుక నాకు తడవు కానీయక నన్ను పంపించుడి, నా యజమానుని యొద్దకు వెళ్ళెదనని చెప్పినప్పుడు**

**వారు ఆ చిన్నదానిని పిలిచి, ఆమె యేమనునో తెలిసికొందమని చెప్పుకొని రిబ్కాను పిలిచి, ఈ మనుష్యునితో కూడ వెళ్ళెదవా అని ఆమెను అడిగినప్పుడు వెళ్ళెదననెను.**

**కాబట్టి వారు తము సహోదరియైన రిబ్కాను ఆమె దాదిని అబ్రహాము సేవకుని అతనితో పచ్చిన మనుష్యులను సాగనంపినప్పుడు**

**వారు రిబ్కాతో మా సహోదరీ, నీవు వేలవేలకు తల్లివగుదువు గాక, నీ సంతతి వారు తమ పగవారి గవినిని స్వాధీనపరచుకొందురు గాక అని దీవించిరి.**

7. మరియు ఆదికాండము 22వ అధ్యాయములో, 15వ వచనం నుండి యీలాగు చదువుచున్నాము:

**యెహోవా దూత రెండవ మారు పరలోకము నుండి అబ్రహామును పిలిచి యిట్లనెను –**

**– నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుతీయక ఈ కార్యము చేసినందున**

**నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రముల వలెను సముద్రతీరమందలి యిసుక వలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప జేసెదను; నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు.**

**మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదింపబడును. నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహూవా సెలవిచ్చెను.**

8. యిప్పుడు చదవబడిన ఆయన మాటలకు ప్రభువు తన దీవెనలను జతచేయును గాక. దీనిని ఒక పాఠముగా పిలవాలంటే, ఈ ఉదయం నా అంశము, వాగ్దానము చేయబడిన గనినికి ముందు పరీక్షించుట; యిప్పుడు నేను, **"శత్రువుయొక్క గవినిని స్వాధీనపరచుకొనుట,"** అనే అంశమును తీసికొనగోరుచున్నాను.

9. అతడికి ఒక వాగ్దానము నిచ్చినందున, దేవుడు ఆ పితరుని పరీక్షించుచుండెను. మరియు దేవుడు వాగ్దానము చేసినప్పుడు, ఆయన చెప్పిన దానిని లేక ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు ముందు, ఆ వ్యక్తి ఆ వాగ్దానమునకు యోగ్యుడని ఆయన నిశ్చయత కలిగియుండగోరును. కావున అతని సంతతి ద్వారా లోకమంతా దీవించబడునని అబ్రహామునకు వాగ్దానము చేయబడెను; అతడొక కుమారుని కనుననియు, మరియు ఈ కుమారుని నుండి లోకమంతటినీ దీవించు ఒక సంతతి వచ్చుననియు. మరియు అతనికి ఆ వాగ్దానము యియ్యబడినప్పుడు, అబ్రహాము 75 ఏళ్ళ వృద్ధుడు, మరియు అతని భార్యయైన శారా 65 ఏళ్ళ వృద్ధురాలు. అయితే అబ్రహాము దేవునియొక్క వాగ్దాన విషయమై అవిశ్వాసము చేత తొట్రుపడక, దేవుని స్తుతించుచూ బలముగా ఉండెనని బైబిల్ చెప్పుచున్నది. మరియు దేవుడు పర్యాయము వెంబడి పర్యాయము



కొర్నేలి యింటివారు -- అన్యులు దానిని పొందిరి. అప్పట్నుంచి అదంతా అంతే. యిప్పుడామె అందరికీ తెరవబడియున్నది. కనుక, అదీ సంగతి. చూడండి, అతడు దానిని తెరవవల్సియుండెను. పనులు చేయుటకు దేవునికి పద్ధతులున్నవి.

113. యిప్పుడు, ఈ ఉదయం, సంతతికి వాగ్దానము చేసినవాడు, మరియు సంతతి యిక్కడ కూర్చొనియున్నట్లయితే.... మీలో ప్రతిఒక్కరూ అని నేను నమ్మగోరుచున్నాను. సంతతి యిక్కడ కూర్చొనియున్నట్లైతే, నిశ్చయంగా ఆ సంతతి వాగ్దానమును చూచును. యిప్పుడిక్కడ నిల్చుని చేతులెత్తినవారిలో ప్రతిఒక్కరూ, యింతకు ముందెన్నడూ కూటములకు కూడా వచ్చియుండలేదు. వారు నాకు క్రొత్తవారు. వారిలో ఒక్కరిని కూడా నేనెరుగను. వారిక్కడికి రాగా, కొద్ది నిముషాల క్రితం బిల్లీ వారికి ప్రార్థనా కార్డు యిచ్చాడు, మరియు వారిక్కడ నిలబడియున్నారు. మీవద్ద ప్రార్థనా కార్డులు లేవనీ, యింకా మీరిక్కడ క్రొత్తవారిగా ఉన్నారనీ తెలుపుతూ ఆ వెలుపట ఉన్న మీలో చాలామంది మీ చేతులనెత్తారు. దానితో దీనికేం సంబంధం లేదు. ఆ వాగ్దానికి మీరు వారసులని మీరు నమ్మండి చాలు. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థపరచబడ్డారని మీరు నమ్మండి చాలు; దానిని మీ హృదయమంతటితో నమ్మి ఆయనను కనిపెట్టండి.

114. ఈ వరములో ఉన్న ఒకేఒక్కటి మిమ్మల్ని మీరు ఆయనకు సమర్పించుకొనుటయే. నేనేమీ చెప్పను; చెప్పటం ఆయన పంతు. మరియు యిది ఆయనయొక్క ప్రవచనాత్మయైతే, ప్రవక్త ఎల్లప్పుడూ "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుని" కలిగియుండెను. అది ఎల్లప్పుడూ సరియై యుండెను. మరియు సిద్ధాంతపరమైన ప్రశ్నకు ఆస్కారం లేదు, ఎందుకంటే, అది దేవుడైతే, అది బైబిల్‌తో క్రమపడియుండవల్సియున్నది. దేవుడు ఒకానొకటి చెప్పి, తర్వాత దాని విషయమై వెనక్కి మళ్ళుట గానీ, దానిని వంకర త్రిప్పుట గానీ చేయజాలడు. అది ఎల్లవేళలా అదే విషయంగా ఉండవలసియున్నది.

115. యిప్పుడు, అక్కడున్న నీవు, నీలో ఉన్నదానంతటితో నీవు నమ్ముచున్నావు, నీవు నమ్ము. యిప్పుడు, ఎంత మాత్రమూ కదలొద్దు; యిప్పుడు ప్రతిఒక్కరూ నిజంగా నిశ్చలంగా కూర్చోండి. మీరెంత నెమ్మదిగా మరియు మృదువుగా ఉండగలరో అలా... ఈ ఉదయం యిక్కడ నిలబడిన మొదటి వ్యక్తి ఒక పురుషుడగుట తటస్థించినది. యిప్పుడు, మనము ఈ లేఖనమును తీసికొనబోవుచున్నాము.

116. యిప్పుడు నేనెక్కడ నిలబడ్డానో మీరు చూస్తున్నారా? ఎందరు దానిని అర్థం చేసికొనగలరు? నా జీవితంలో ఎన్నడూ నేను నా కన్నులు మోపని పురుషులూ మరియు స్త్రీలు యిక్కడ నిలబడియున్నారు. వారు కనీసం కూటమునకు కూడా ఎన్నడూ రాలేదు; మరియు వారెక్కడ నిల్చున్నారో మీరు చూస్తున్నారు. ఏం జరగబోతుందో వారికి తెలియదు; ఏం జరగబోతుందో నాకు తెలియదు. కాని దేవుడు దానిని వాగ్దానం చేసెను. అతడు

107. యిప్పుడు యిక్కడ, ఈ సమాజములోని ప్రజలకు నేనిది చెప్పుటకు ప్రయత్నించు చున్నాను. యేసు క్రీస్తు ఆ రాజ సంతానమని. అది మనము కాదు; అది ఆయన. మనము కేవలం దానికి వారసులం, కాని సమస్తమునూ మనవి.

108. సీమోను వచ్చిన ఆ దినమున మీరక్కడ నిలిచియున్నట్లైతే ఏమగును, మరియు మీరు -- ఎవరూ కాక, ఆయన చేసిన మొదటి క్రియ యిదే? మరియు యిప్పుడు ఆయన చేసినట్లైతే ఈ ప్రజలకు అదే మొదటి క్రియ అగును; యింతకు ముందెన్నడూ వారు దీనిని చూడలేదు.

109. కాని ఒక కాగితపు ముక్కపై తన పేరున సంతకము చేయుటకు కావల్సిన విద్య కూడా లేని, చేపలు పట్టు ఒక ముసలివాడైన, సీమోను వచ్చినప్పుడు. అతడు విద్యలేనివాడు మరియు పామరుడని బైబిల్ చెప్తున్నది. (''మరియు'' ఒక సముచ్ఛయము – conjunction), పామరుడూ మరియు విద్యలేనివాడు, రెండూను. మరియు, అంతట ఆయన సూచనలోనికి నడిచివెళ్ళినప్పుడు -- యేసు ఎదుట, ''నీ పేరు సీమోను'' అని యేసు చెప్పెను. అతడేమనుకున్నాడని మీరనుకుంటున్నారు? మీరక్కడ నిలిచి యున్నట్లైతే మీరేమనుకునేవారు? ''మరియు నీ తండ్రి పేరు యోనా. యికపై నీవు పేతురనబడుదువు.'' నీవేమనుకునేవాడివి? ఆ మనుష్యుడు అతని తలంపులను చదువుచున్నాడా? సరే, మీరేమనుకున్నారు? అది మెస్సీయ్యాయొక్క సూచనయని మీరనుకొనియుందురా?

110. ఒక కాలంలో అది మెస్సీయ్యా యొక్క సూచనైతే, రెండవ కాలంలోనూ, మూడవ కాలంలోనూ, నాల్గవ కాలంలోనూ, ప్రతి కాలంలోనూ ఆలాగే అదే మెస్సీయ్యాయొక్క సూచనగా ఉండవలసియున్నది, ఎందుకంటే దేవుడు మారజాలడు. మరియు మెస్సీయ్యా దేవుడై యుండెనని ఎందరికి తెలియును? నిశ్చయంగా అది అభిషేకించబడినదై యుండెను. కావున ఆయన మారలేడు. ఆయన ఆలాగే ఉండవలసియున్నది.

111. ఆ కారణము చేతనే ఆయన యూదులకిచ్చిన అదే సాక్ష్యమును సమరయులకునూ యివ్వవలసి వచ్చెను, ఎందుకంటే మూడు జాతులుగా ఉన్న ప్రజలు, హాము, షేము మరియు యాపెతుయొక్క జనులై యున్నారు: యూదుడు, అన్యుడు మరియు సమరయుడు.

112. ఇప్పుడు, మీరు పరిశుద్ధాత్మను గమనించారా? రాజ్యమునకు తాళం చెవులు పేతురు కలిగియుండెనని ఎందరు గమనించారు? పెంతెకోస్తు దినాన యూదుల కొరకు అతడు దానిని తెరిచాడని మీరు గమనించారా? ఫిలిప్పు వెళ్ళి సమరయులకు బోధించాడు, యింకా వారికి యేసు క్రీస్తు నామంలో బాప్తిస్మమిచ్చాడు; అయితే యింకా పరిశుద్ధాత్మ వారి మీదికి రాలేదు; వారు పేతురు కొరకు కబురు పంపి అతని తీసుకొని రావల్సివచ్చెను, అతడు వారిపై తన చేతులుంచినప్పుడు వారు పరిశుద్ధాత్మ పొందిరి. అది నిజమేనా?



అతడిని పరీక్షించెను, అయితే ఆ ఆశీర్వాదము నెరవేరుటకు మునుపు అతడు ఆ చివరి పరీక్ష యొద్దకు వచ్చెను.

10. అబ్రహాము సంతతి అంతటి విషయములో అది ఆ విధముగానే ఉండును. సరిగ్గా ఆ వాగ్దానము నిచ్చుటకు ముందు, దేవుడు మనకు ఆ చివరి పరీక్ష పెట్టును. ఒకవేళ సాధ్యపడితే, యిక్కడ నేనొక విషయాన్ని వ్యక్తిగతంగా చెప్పగోరుచున్నాను, కాని దానిని నేను అట్టిపెడతాను. దాని విషయంలో నువ్వు ఎలా స్పందిస్తావో చూడటానికైన ఆ ఆఖరి పరీక్ష... మరియు ఆయన అబ్రహామునకు ఈ పరీక్ష యిచ్చినప్పుడు, అతడు మొదలుపెట్టినప్పుడెంత నమ్మకముగా ఉన్నాడో అంతే నమ్మకముగా ఉండుటను అతడు కనుగొనెను. స్వస్థత విషయమైన ఆయన వాగ్దానమును తీసికొనుచున్న మనము, యిక్కడ నిల్చుని దానిని స్వీకరించినప్పుడు ఉన్నంత నమ్మకముగా ఉన్నయెడల అది ఎలాంటి దీవెనగా ఉండునో కదా డాక్టర్ ఏమి చెప్పినా సరే, అంతే నమ్మకముగా నిలబడుట.

11. మరియు తన ఏకైక కుమారుని అట్టిపెట్టుకొనక, అతడు దీనిని చేసినప్పుడు తన సాక్ష్యమును నాశనము చేయునట్టు, కత్తిని ఇస్సాకు ఛాతిలోనికి దూయబోయినప్పుడు... తనకు తెలిసిన, తను ఎరిగియున్న భూమియందంతటా, తానొక కుమారుని కనబోవు చున్నానని అతడు సాక్ష్యమిచ్చెను. మరియు ఆ కుమారుడు వచ్చినప్పుడు, వెనక్కి వెళ్ళి? (double back), అతని సాక్ష్యము నెరవేరుటకు ఉన్న ఏకైక ఆశను నాశనము చేయమని అతడికి చెప్పబడెను. దేవునియందు అతనికి గల విశ్వాస విషయములో అతడు విధేయుడిగా ఉండుటను దేవుడు చూసినప్పుడు, దేవుడు పరలోకమునుండి చూసి, ''నా తోడని ప్రమాణము చేసియున్నాను, నిన్ను దీవించి విస్తరింపజేసెదను; మరియు నీ సంతతి శత్రువు యొక్క గనినిని స్వాధీనపరచుకొనును,'' అని చెప్పెను. ఏమి వాగ్దానము!

12. మరియు ముందుగా చెప్పబడిన, వాగ్దానము చేయబడిన, ఎదురు చూడబడిన, ఈ కుమారునికి తల్లిగా ఉండవలిసిన రిబ్కా, ఆమె ఎన్నడూ ఎరుగని క్రొత్త మనుష్యుని విషయమై ఆఖరి పరీక్షకు పిలువబడినప్పుడు, పరిశుద్ధాత్మ పనిచేయుటను ఆమె మాత్రమే చూసింది... లేదా పరిశుద్ధాత్మను పనిచేయుటను మాత్రమే ఆమె చూసింది.... (She seen the working of the Holy Spirit...) మరియు ఆమె ఎన్నడూ ఎరుగని మనుష్యునికి భార్య యగుటకు ఈ క్రొత్త మనిషితో ఆమె వెళ్ళవలెనా అని ఆమె తల్లిదండ్రులు పూర్తిగా నిర్ణయించలేకపోయినప్పుడు, ఆమె ఆఖరి పరీక్ష యొద్దకు తీసికొని రాబడింది. ''మనము ఆ చిన్నదానిని పిలిచి, ఆమెనే అడుగుదుము. ఆమె వెళ్ళునా అనునది ఆమె నోటనుండియే తెలిసికొందుము, అపుడు లేక కాదు.''

13. దేవుని యొక్క సంతతి అంతటి యొద్దకే అది ఆ విధంగానే తీసికొనిరాబడును. అది నీ నోటనుండి రావలసియున్నది. దేవుడు నీయొద్దనుండి వినగోరుచున్నాడు.

14. కనుక ఆమె పరీక్షించబడినప్పుడు, ఆమె ఒక్క క్షణం కూడా మొహమాటపడలేదు. ''నేను వెళ్తాను,'' అని ఆమె చెప్పింది. అది నాకు నచ్చింది. ''నా మనస్సును సిద్ధపరచుకొననిమ్ము, దానిని అధ్యయనం చేయనిమ్ము,'' కాదు. ఆమె పూర్తిగా ఒప్పించ బడినది. దేవుడు ఆ జనులనే ఉపయోగించుకొనగలడు, దేవుడు తన వాగ్దానమును నెరవేర్చునని నీవు పూర్తిగా ఒప్పించబడినప్పుడు, ''నేను వెళ్ళెద''నని చెప్పింది.

15. మరియు అప్పుడు ఆమె జనులు ఎంతటి అభిషేకము కలిగియున్నారంటే, బహుశా అది వారెరుగరు, కాని ఈ అందమైన యూదు బాలికను, ఒంటె నెక్కించి ఒక క్రొత్త దేశము లోనికీ, క్రొత్త ప్రజల మధ్యకు పంపించుచుండగా, తమ సహోదరియూ తమ కుమార్తెయు అయిన ఆమె పై తమ చేతులుంచి ప్రవచించిరి... కాని వారిలో ఏదో ఒకటి యున్నది; ''నీ సంతతి తమ శత్రువు గనినిని స్వాధీనపరచుకొనును గాక. నీవు వేల వేలకు (thousands of millions - పందల కోట్లకు) తల్లివగుదువు గాక,'' అని వారన్నారు.

16. అయితే ఈ రోజు ఆ జాతి జనులు మరియు దేవునియొక్క ప్రజలు సముద్రము నుండి సముద్రము వరకూ లోకమందంతటా విస్తరించియున్నారు (strowed). మరియు ఆ పునరుత్థానములో వారు ఆకాశనక్షత్రముల వలె నుందురు; ఆకాశము గుండా వెళ్ళుచూ తమ స్థానమును తీసికొను ఆ కాంతివంతమైన వెలుగుల వలె. మరియు వారు వచ్చినప్పుడు వారు సముద్రము వలె – – లేక సముద్రతీరమందలి యిసుక వలె నుందురు. వారు పందల కోట్ల కొలది యుందురు.

17. ''నీ సంతతి తన శత్రువుయొక్క గనిని స్వాధీనపరచుకొనును'' అది దేవుడు ఒట్టుపెట్టి చేసిన వాగ్దానము. అబ్రహాముయొక్క సంతతి... అంతట, వారు ఆ శరీరములో భాగము గనుక, ఆ తల్లి కూడా ఆ కుమారునిలో భాగమని, ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా చూసి, ఈ జనుల ద్వారా పనిచేయుచున్న ఆ పరిశుద్ధాత్మ అప్పుడు, ''అతడు... నీ సంతతి శత్రువు గనినిని స్వాధీనపరచుకొనును గాక,'' అని చెప్పెను. అటు పై, ఆయన శత్రువు గనినిని స్వాధీనపరచుకొనునని దేవుడు ప్రమాణము చేయుట, అప్పుడు సజీవ దేవునియొక్క సంఘాన్ని అది ఏ స్థితిలో ఉంచుతుంది?

18. మనము క్రీస్తునందు చనిపోయి యుండుట వలన మనము అబ్రహాము సంతతియై యున్నాము; మనము అబ్రహాము సంతతిని సంతరించుకొనినవారమై, ప్రమాణము చేయబడిన అదే వాగ్దానమునకు అతని తోడి వారసులము. మనము అబ్రహాము సంతానమై అతనికియ్యబడిన ప్రతి వాగ్దానమునకూ వారసులమైయున్నాము. కాని పరీక్షలు వచ్చినప్పుడు, మనము విఫలమగునది అక్కడే. అయితే, అబ్రహాముయొక్క నిజ సంతతి విఫలమగునని నేను నమ్ముట లేదు, వారునూ అబ్రహాము నిలిచినంత ధైర్యము గానూ, విధేయముగానూ నిలుచుదురు.



99. యిప్పుడు, యేసు చెప్పెను, ''కొద్దికాలమైన తర్వాత, కొంచెం కాల వ్యవధి తర్వాత, లోకము యిక నన్ను చూడదు. అయినా మీరు నన్ను చూచెదరు, ఏలయనగా నేను మీ మధ్యను, యింకా మీ యందును ఉందును. మరియు నేను చేసిన క్రియలు మీరునూ చేతురు. నేనిక్కడ చేసిన వాటికంటే మీరు మరియెక్కువ చేతురు, ఎందుకంటే నేను తండ్రి యొద్దకు వెళ్ళి పరిశుద్ధాత్మ రూపంలో తిరిగి వచ్చెదను.'' ఆ బలి చెల్లించబడినది, ఆ రాజ సంతతి మరణించి, ఆ రాజ సంతతి తిరిగి లేచెను. ఇప్పుడు దానిని విశ్వసించుట ద్వారా సంఘము నీతీకరించబడి నిలిచియున్నది, మరియు ఆ రాజ సంతానము ఈ ప్రజలలోనికి వచ్చి వారిని సహవారసులుగా – దేవునియొక్క కుమారులూ మరియు కుమార్తెలుగా చేయగలదు.

100. యిప్పుడు, ఈ ప్రార్థనా వరుసలో లేని మిగిలిన వారికి, ... ఆ ప్రజలకు కార్డు లివ్వమని నేనతనికి చెప్పాను. ఈ ఉదయం నేనతడికి ఫోను చేసినప్పుడు... అతడు నాకు ఫోన్ చేసి, ''నాన్నా, అక్కడికెళ్ళి కొన్ని కార్డులివ్వమంటావా?'' అన్నాడు.

101. ''టేబర్నికల్ బయటివారు కనీసం పదిమంది ఉంటే,'' అని నేనన్నాను. యిప్పుడు, కొన్నిసార్లు టేబర్నికల్‌లో నేను వారిని పిలచి వారికి ప్రార్థనా కార్డులిస్తాను. మీరు వెనక్కి వచ్చి, ''సరే, అతడు వారినెరుగును, వారు టేబర్నికల్ వారు. అతడికి వారి పరిస్థితి తెలియును. నిశ్చయంగా,'' అందురు.

102. అంతట నేను తిరిగి, ''కేవలం టేబర్నికల్ బయటి వారే రండి. సరే, ప్రార్థనా వరుసలోనికి ప్రవేశించువారు, టేబర్నికల్ వెలుపటి వారైన మీరే,'' అందును.

103. ''ఓ, వారిని మేమెరుగ''మని టేబర్నికల్ అన్నది. ''వారి సమస్యేమిటో మనమెరుగము.

104. అతడు దానిని గురించి అబద్ధము చెప్పుచుండెనేమో.'' చూశారా?

105. అప్పుడు, ''ఎవరూ రావద్దు. అక్కడ కూర్చొనియున్న టేబర్నికల్‌కి చెందనివారిని పరిశుద్ధాత్మయే యెంచుకొన''నిమ్మని నేనందును. అయినా మీరు అలా...

106. దేవునియొక్క కుమారునిగా ఉండుటకు అతడు ముందుగా ఏర్పరచబడకపోతే, ఒక మనుష్యుని దేవుని యొద్దకు తెచ్చుటకు ఏ మార్గమూ లేదు. అది చేయుటకు ఏ మార్గమూ లేదు. ''నా తండ్రి అతడిని ఆకర్షిస్తేనేగాని యే మనిషీ నా యొద్దకు రాలే''డని యేసు చెప్పెను. మరియు అదే నిజం. ఆయన చేసిన ప్రతిదానికీ, ఏదో ఒకటి విరోధముగా ఉండవలసియుండెను; మరియు యిలా చేస్తే, యిది వెనుకటి వలె అలా ఉండవలిసి యుండెను. చూడండి, అది కేవలం అవిశ్వాసమే అయినను జ్ఞానము దాని పిల్లలను బట్టి తీర్పు పొందును. కావున మీరు, మీరు చూడండి...

95. యేసు, ''మీరు యెరూషలేములోనైనను, ఈ పర్వతము మీదనైనను ఆరాధించక ఆత్మయందు ఆరాధించు ఘడియ వచ్చుచున్నది; ఏలయనగా దేవుడాత్మయై యున్నాడు; మరియు ఆయన నారాధించువారు ఆత్మయందును, సత్యమందును ఆరాధించవలసి యున్న''దని చెప్పెను. చూశారా?

96. సరే, ఆమె సమస్య ఎక్కడున్నదో కనుగొను వరకూ ఆయన ఆ సంభాషణను కొనసాగించెను. ఏంటి... ఆమె సమస్యేంటో మీకు తెలుసా? ఆ బావియొద్దనున్న స్త్రీయొక్క వ్యవహారమేమిటో ఎవరికైనా తెలుసా? ఆమెకు చాలామంది భర్తలుండిరి, కాదా? కావున ఆయన, ''వెళ్ళి నీ భర్తని తీసుకొని యిక్కడికి ర''మ్మని ఆమెతో చెప్పెను.

''నాకు ఏ భర్తా లే''దని ఆమె చెప్పింది.

''అది నిజం. నీకు ఐదుగురుండిరి, మరియు యిప్పుడు నీవు ఎవరితో అయితే జీవిస్తున్నావో అతడు నీవాడు కా''డనెను.

ఆమె యన్నది, ''అయ్యా...'' యిప్పుడామెను గమనించండి.

''అయ్యా, నీవొక ప్రవక్తవని నేను గ్రహించుచున్నాను.''

97. మీరు ఆ ప్రక్కన వ్రాసిన దానిని చదివినట్లయితే, మూల భాషలో, ''అయ్యా, నీవు... నీవు ఆ ప్రవక్తవని గ్రహించుచున్నా''నని కనుగొనగలరు. మీకు గుర్తుందా, బైబిల్, ''ఆ ప్రవక్త,'' అంటూ ఉంటుంది? ''నీవు ఆ ప్రవక్తవా?'' అది ఏ ప్రవక్త? ఒకరు లేచునని మోషే ఎవరి గూర్చి చెప్పెనో ఆయన. ''నీవు ఆ ప్రవక్తవని నేను గ్రహించుచున్నాను. యిప్పుడు, మెస్సీయ్యా వచ్చినప్పుడు ఈ క్రియలు చేయునని మాకు బోధించబడినది; మరియు మేమెరుగుదుము.'' అది మెస్సీయా యొక్క సూచనగా ఉన్నది, ఆమె సమస్య ఏమిటో కనుగొనుట, అవునా? ''మెస్సీయ్యా వచ్చినప్పుడు ఈ సంగతులు మాకు చెప్పునని మేమెరుగుదుము. కాని నీవెవరవు?'', అన్నది.

''నీతో మాట్లాడుచున్న నేనే ఆయనను,'' అని ఆయన చెప్పెను.

98. ఆమె తన కుండను విడిచిపెట్టింది. ఆమె తన గుండె పట్టుకొని, తన చేతులను ఛాతిపై పెట్టుకొని, గంతులేస్తూ, ''వచ్చి, నేను చేసిన పనులు నాతో చెప్పిన ఒక మనుష్యుని చూడండి. ఆయన స్వయంగా మెస్సీయ్యా కాడా? ఒకడు వచ్చునని బైబిల్ చెప్పినది ఈయన గురించే కాదా? అతడొక యూదుడు, అక్కడ కూర్చొనియున్నాడు, కేవలం ఒక సాధారణ మనిషి, అక్కడ ఒక వడ్రంగి వలె అగుపడుచున్నాడు. కాని నేను ఐదుగురు భర్తలను కలిగియుంటినని అతడు నాతో చెప్పాడు, మరియు అది నిజమని మీకందరికీ తెలుసు. ఇది... ఆయన మెస్సీయ్యా అవ్వవల్సియున్నది,'' అంటూ పట్టణంలోనికి పరుగెత్తినదని నేననుకుంటున్నాను. అది నిజమేనా?



19. దానిని నెరవేర్చుటకు తప్ప, దేవుడు ఏదీ చెప్పజాలడనీ, లేక ఏ వాగ్దానమూ చేయజాలడనీ యిప్పుడు మనం చూస్తున్నాం. దేవుడై యుండుటకు దానిని ఆయన చేయవలిసియున్నది. ఏళ్ళు గడిచిన తర్వాత, అదే జనులు, వాగ్దానము చేయబడిన ఆ ప్రజలు, అబ్రహాము సంతతి వారు, ఒక వాగ్దాన దేశములోనికి ప్రయాణమై వెళ్ళుచుండగా, ఒక గనిని వారికి విరోధముగా ఎదురు నిలిచెను; మరియు అతడు తన సొంత సహోదరుడైన మోయాబు; ''నీవు నా దేశమును దాటి వెళ్ళవు. నీవు నా దేశము దాటి వెళ్ళకుండా నేను చూస్తాను,'' అని అతడన్నాడు.

20. ''మా ఆవులు నీ గడ్డిని తిన్నయెడల, లేక అని నీ నీటిని త్రాగినయెడల, మేము నీకు వాటి వెల చెల్లించెద''మని యితడన్నాడు.

21. కాని అతడు, ''నీవు ఈ దేశమును దాట''వన్నాడు.

22. అయితే దేవుని వాగ్దానము నెరవేరినది. అయితే వారు వెళ్ళి ఈ ప్రజలను శపించుట కొరకు తమ ప్రవక్తయైన బిలాముని అక్కడికి తీసుకొచ్చారు. మరియు అతడిలా అన్నాడు. వాగ్దాన సంతతిలోని నీచ భాగాన్ని అతడికి చూపించుటకు వారు ప్రయత్నించారు, కాని దేవుడు అతడికి దానిలోని అత్యున్నత భాగాన్ని చూపించాడు. ''ఇశ్రాయేలును శపించువాడు శపించబడుదుడు, మరియు అతడిని దీవించు వాడు దీవించబడు''నని అతడన్నాడు. మరియు ఆటంకము తొలగించబడి ఇశ్రాయేలు చదును భూములను (plains) దాటెను. అతడు తన శత్రువుయొక్క గనిని స్వాధీనపరచుకొనునని దేవుడు వాగ్దానము చేసెను.

23. తర్వాతి సంవత్సరములలో అబ్రహాము సంతతియై యుండుట వలన, ఈ నమ్మకమైన సంతతియొక్క క్రమములో ఉన్న దానియేలను పేరుగల ఒకడు వచ్చెను. మరియు జగత్పునాది వేయబడక మునుపే తన ప్రవక్తగా ఉండుటకై దేవుడతనిని ఎంచుకొనెను. మరియు అతడు ధైర్యముగా జీవించెను, యింకా అతడు నమ్మకముగా జీవించెను; మరియు అన్య దేశములో కూడా, ''వారితో నన్ను నేను అపవిత్రపరచుకొనును,'' అని తన హృదయములో నిశ్చయించుకొనెను. అదీ అబ్రహాముయొక్క నిజమైన సంతానము; ఒక భిన్నమైన దేశములో జీవించుచూ, భిన్నమైన ప్రజల మధ్య జీవించుచూ, అయినా వాగ్దాన విషయములో ధైర్యముగా నుండుట, ''వారితో నన్ను నేను అపవిత్ర పరచుకొనను. నేను నమ్మకముగా యుందును.''

24. అతని తండ్రియైన అబ్రహామును పరీక్షించినట్లుగా దేవుడతనిని పరీక్షించెను. మరియు, ''నీవు మాలో ఒకని వలె ఉండి, మేము ఆరాధించు విధముగా ఆరాధించాలి, లేదా నేను నిన్ను ఆకలిగొన్న సింహాలతో నిండియున్న గుహలోనికి విసిరేస్తా''నని రాజు అన్నాడు. తన తండ్రియైన అబ్రహాము వలె, దానియేలు ''నువ్వు నన్ను సింహాల

బోనులోనికి విసిరేయవచ్చు గాక, అయినా నేను నీ విగ్రహాలకు నమస్కరించను. నేను నీ నామకార్థ మతమును తీసికొనను. నేను యెహోవాకు నమ్మకముగా ఉందు''నని చెప్పెను.

25. మరియు అప్పుడు ఆఖరి ఘట్టం వచ్చినది. రాజు తన మాట నిలబెట్టుకొనెను, అతడు ఆ ప్రవక్తను పట్టుకొని, తీసుకెళ్ళి సింహాల గుహలోనికి విసిరించెను. మరియు దానియేలుయొక్క శత్రువైన సింహాలు ఆ ప్రవక్త యొద్దకు వేగముగా రాగా, దేవుడు తన మాట నిలబెట్టుకొనెను. అతడు తన శత్రువుయొక్క గనిని అతడు స్వాధీనపరచుకొనెను. ఆ సింహముల ఎదుట ఒక దూతగా దేవుడు నిల్చుని ఆ గనిని తీసికొనెను. దేవుడు తన మాట నిలబెట్టుకొనెను: ''అతడు తన శత్రువుయొక్క గనిని స్వాధీనపరచుకొనును.'' దేవుడలాగు చెప్పెను.

26. మరియు ఆ కారణము కొరకు నమ్మకముగా ఉండెదమని తమకు తాము ప్రతిజ్ఞ చేసికొనిన, మరొక ముగ్గురు అక్కడ యుండిరి, వారు నిజముగా అబ్రహాముయొక్క సంతతి; మరియు వారు షద్రాకు, మేషాకు మరియు అబెద్నగోలు – మరియు వారు పరీక్షించబడిరి. మరియు, ''వీణెలు వాయించుచున్న శబ్దమూ, మరియు బూరలు ఊదుచున్న శబ్దము మీరు వినినప్పుడు, మీరు మోకరిల్లనట్లైతే; మీరు వేటి కొరకైతే నిలబడుచున్నారో వాటిని విడిచి, మా మతమునకు మీరు మొక్కకపోతే... ఏలాగూ మీరు నిండా మునిగారు (And you are all wet anyhow). మీ మతం మిగతావారి మతం కంటే గొప్పదేం కాదని'' వాళ్ళన్నారు. అది మనం రోజూ వినటం లేదా? కాని, యేసు క్రీస్తు యొక్క మతము భిన్నమైనది. ఆయనయొక్క పునరుత్థాన శక్తి భిన్నమైనది. దేవుడు ఆ తేడా కలుగజేయుచున్నాడు.

27. అయితే, ''మీరు మాలో ఒకరిగా ఉండవలసియున్న''దని వాళ్ళు వీరితో చెప్పినప్పుడు... వాళ్ళలో ఒకరిగా యుండుట షద్రాకు, మేషాకు, అబెద్నెగోలకు బాగానే ఉండేది; కాని వారెన్నడూ అన్యులలో ఒకరిగా ఉండరు. యిప్పుడు, ''మీరది చేయనట్లైతే, అగ్నిగుండములోనికి యిక్కడొక ద్వారమున్నది; దానిని తెరచి మేము మిమ్మల్ని అందులోనికి విసిరేయగలము; అప్పుడు మీరు మాలో ఒకరిగా మారిపోయి ఉంటే బాగుండునని అనుకుంటా''రని వాళ్ళన్నారు.

వారు వాగ్దానాన్ని జ్ఞాపకంచేసికొన్నారు. వాళ్ళు వారిని తిన్నగా ఆ అగ్నిగుండము లోనికి నడిపించుకెళ్ళారు; మరియు వాళ్ళు ఆ తలుపు తెరిచి, వారి శత్రువైన వారిని దహించివేయగల ఆ జ్వాలలలోనికి వారిని విసిరినప్పుడు, వారు తమ శత్రువుయొక్క గనులను స్వాధీనపరచుకొన్నారు. ఆ అగ్నిజ్వాలలలోనికి దేవుడు తన కుమారుని పంపి ఆ గాలులను చల్లబరచెను, మరియు ఆ లోపల ఉండగా వారితో ఆయన మాట్లాడెను.



87. మరియు ఆ కారణము చేతనే నజీన దేవునియొక్క సంఘము దీనికంటే ఒక గొప్ప సంగతిని చూచునని నేను నమ్ముచున్నాను. త్వరలో (చూశారా?), ఇది నేరుగా దానిలోనికి ప్రవేశించబోతుంది, ఎందుకంటే వారు దీనిని నమ్మియున్నారు. సంఘశాఖల ఆటంకముల వలన దీనిని తిరస్కరించిన వారు యిక ఎన్నడైనా దేనినైనా నమ్మితారనేది నాకు అనుమానమే. చూశారా? విషయాలు... నీవు వెలుగులో నైనా నడుస్తావ్ లేదా గ్రుడ్డివానిగానైనా ఉంటావ్. కాంతి గ్రుడ్డితనము కలుగజేయును, లేక త్రోపచూపును.

88. నేను లిబర్టీ విగ్రహం దగ్గర చిన్న పక్షులను చూశాను. (థామ్ సహోదరుడా, నీవక్కడికి వెళ్ళినప్పుడు దానిని తప్పకుండా చూడు. చూశారా?), అక్కడ దానికి విరోధంగా అని తమ బుర్రలు (brains) కొట్టుకుంటాయి. ''విషయమేంటి?'' అని నేనన్నాను.

89. ''తుఫానులో వెలుగును వెంబడించి సురక్షిత స్థలానికి వెళ్ళే బదులు, అవి ఆ వెలుగును ఆర్పే ప్రయత్నం చేసి తమను తాము చంపుకుంటున్నా''యని చెప్పెను.

90. నీవు వెలుగుకు విరోధంగా కొట్టినప్పుడు జరిగేది అదొక్కటే, ఆధ్యాత్మికంగా నిన్ను నీవు చంపుకుంటావు. ఆయన ఆ వెలుగులో ఉన్నాడు. కనుక, కేవలం ఆ వెలుగులో నడుచుకొనుడి, అప్పుడు మనం ఒకరితో ఒకరు సహవాసం కలిగియుందుము, సంఘములన్నీ నమ్మి కొనసాగి దేవుని దీవెనలను ఆస్వాదించును. అది అద్భుతంగా ఉండదా?

91. ఆ సమరయ స్త్రీ వచ్చినప్పుడు చూడండి. యిప్పుడు, ఆమె ఒక సమరయురాలు, యూదురాలు కాదు, సమరయురాలు. మరియు ఆయన, ''నాకు దాహమునకి''మ్మనెను. మరియు ఆ సంభాషణ కొనసాగినది. ఇప్పుడు ఇది క్రొత్తగా వచ్చినవారికొరకు మరియు సంభాషణ కొనసాగినది.

92. యిప్పుడు, ఆయన మెస్సీయ్యా అని ఆమెకు తెలియదు. ఆయన కేవలం ఒక మనుష్యుడు, ఒక యూదుడు. ఆమె మొదట ఎలా మాట్లాడిందో చూడండి; ''ఏం, యూదలైన మీరు ఒక సమరయ స్త్రీతో యిలా మాట్లాడుట ఆచారము కా''దని ఆమె యనెను. ''మనకు ఒకరితో మరొకరికి సంబంధములు లే''వని ఆమె చెప్పెను.

93. ''కాని నీతో మాట్లాడుచున్నదెవరో నీవెరిగినయెడల, నీవు నన్ను దాహమునకిమ్మని యడుగుదువు, మరియు నీవిక్కడికొచ్చి చేదుకొననవసరము లేని నీళ్ళు నేను నీకిచ్చెద''నని ఆయన చెప్పెను.

94. ఏం, ''యిప్పుడు, ఒక్క నిమిషం'' అని ఆమె అనెను. ''మేము ఈ పర్వతము మీద ఆరాధింతుము, మరియు యూదులైన మీరు యెరూషలేములో ఆరాధింతు''రని ఆమె చెప్పెను.

సొంతవారు ఆయనను స్వీకరించలేదు, అందువలన, అప్పుడాయన... యిప్పుడది అన్యజనుల యొద్దకు వెళ్ళవలసియున్నది, చూడండి, ఎందుకంటే తన సొంతవారు ఆయనను స్వీకరించలేదు. అయితే ఆయనను స్వీకరించిన వారందరికీ దేవుని కుమారులగుటకు ఆయన శక్తినిచ్చెను.'' కావున యిప్పుడాయన అన్యుల వైపు తిరిగియున్నాడు, మరియు రెండు వేల సంవత్సరాలుగా అలా ఉన్నాడు. అయితే ఇప్పుడాయన చేసిన క్రియలను గమనించండి.

82. మరియు ఇది జరుగుట చూసిన తర్వాత ఫిలిప్పు వెళ్ళి నతానియేలును కనుగొని, తానెవరిని కనుగొన్నదీ, మరియు ఆయన చేసినది నతానియేలుకు చెప్పెను – మరియు అది అతడిని ఆశ్చర్యపరచెను. దానినతడు నమ్మలేకుండెను; అయితే అతడు ఆయన ఎక్కడ ఉన్నాడో కనుగొని ప్రభువైన యేసు సన్నిధిలోనికి వచ్చినప్పుడు, ఆయన యొక్క సన్నిధిలోనికి వచ్చినప్పుడు, యేసు, ''ఇదిగో కపటము లేని ఒక ఇశ్రాయేలీయుడు,'' అని చెప్పెను.

83. యిప్పుడు, నీవక్కడ నిలిచియుండినట్లైతే, ఆయన ఎవరై యున్నారనేది అర్థం చేసికొనుటకు సరిపడునంత ఆధ్యాత్మికంగా నీవుండెడివాడివని నీవనుకొనుచున్నావా? నీవది చేసియుండెడివాడివని నీవనుకొంటున్నావా? యిప్పుడు చూడండి. చూడండి, ఆ మనిషి, కేపలం ఒక అపరిచితుడు, అక్కడ అతడొక మత్స్యకారుడు కావచ్చును. ఆయన ఒక వడ్రంగి, ఆయన వడ్రంగియే. ఈ నడివయస్కుడైన వడ్రంగి అక్కడ నిలిచియుండగా ఈ మనిషి అక్కడికి వచ్చెను. ఆయన అతడిని చూచి, యిక్కడున్న మనుష్యులలో ఒకని వలె, ''ఇదిగో, కపటము లేని ఒక ఇశ్రాయేలీయు''డని చెప్పెను. సరే, అతడొక ఇశ్రాయేలీయుడని ఆయనకెలా తెలుసు? అతడి వస్త్రధారణను బట్టి కాదు, ఎందుకంటే వారంతా ఒకే విధమైన వస్త్రధారణ చేస్తారు. ''అతనిలో ఏ కపటము లేదు.'' అతడు కపటములేని మనిషని ఆయనకెలా తెలుసు?

84. అందుచేత ఈ మనుష్యుని అది ఆశ్చర్యపరచినది; ఒక నిజమైన విశ్వాసిగా, ''రబ్బీ (లేక సహోదరుడా, బోధకుడా, ఉపదేశకుడా), అసలు నీవు నన్నెప్పుడు చూశా''వని అనెను. చూడండి. అతడాయనను ప్రశ్నించుచుండెను.

85. ''ఫిలిప్పు నిన్ను పిలవక మునుపు, నీవు ఆ చెట్టు క్రింద ఉన్నప్పుడు, నేను నిన్ను చూశాను.'', అని ఆయన చెప్పెను.

''నీవు దేవుని కుమారుడవు. నీవు ఇశ్రాయేలు రాజువు.'' అని అతడన్నాడు.

86. ''నేను నీకిది చెప్పినందుకు యిప్పుడు నీవు నన్ను నమ్ముచున్నావా; యిప్పుడు నీవు దీనికంటే గొప్ప సంగతులను చూచెద''వని యేసు చెప్పెను.



దేవుని వాగ్దానము నెరవేరినది. వారు శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనిరి. మొదటి పరీక్షించబడి, అప్పుడు శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనిరి.

28. ''ఈ చిన్నవారిలో ఒకరిని మీరు అభ్యంతరపరచుట కంటే, మీ మెడకు తిరుగటి రాయి చుట్టబడి మీరు సముద్రపు లోతులలోనికి ముంచివేయబడుట మేలు కదా. నా యందు విశ్వాసముంచు ఈ చిన్నవారికి అభ్యంతరము కూడా కలుగజేయకుడి. మరియు నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడించు''నని వాగ్దానము చేసినది యేసు కాదా?

29. ఆయన ఒక తేడా కలుగజేసెను. ఎవరు నమ్మారు ఎవరు నమ్మలేదనే దానిని ఆయన ప్రదర్శించెను. ఎల్లప్పుడూ మూడు గుంపులు జనులుందురు; అవిశ్వాసి, బలవంతపు – విశ్వాసి (make- believer), మరియు విశ్వాసి. అయితే ఎవరు విశ్వాసి అనేది రుజువు చేయటకు దేవునికొక మార్గమున్నది. విశ్వాసి దేవుడు నిజమని చెప్పినదాని పైన స్థిరముగా నిలబడును. అవును.

30. ఒక చరమాంకమునకు (showdown, ఆఖరి ఘట్టము) వచ్చినప్పుడు, తిప్పీయుడైన ఆ ఏలియా, యింకా దేవుని కొరకు జీవించువాడు దేశములో తానొక్కడే యున్నాడని అనుకొనెను. మరియు రాజు అతనిపై వ్యాజ్యమాడదలచెను; వారతనిని వేధించిరి. మరియు రంగులు పూసుకున్న యెజెబెలు అను పేరుగల ఆ చిన్న రాణి అతడి ప్రాణము తీసెదనని బెదిరించెను. మరియు అది చరమాంకముకు వచ్చినప్పుడు ఏలియా శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనెను; మరలా దేశమంతటినీ తిరిగి దేవుని వైపునకు త్రిప్పెను. దేవుడు తన వాగ్దానమును నిలుపుకొనును.

31. అబ్రహాము సంతతియైన ఈ రాజ సంతానపు క్రమమునకు చెందిన మోషే, ఇశ్రాయేలు సంతతిని విడిపించుటకు ఐగుప్తునకు పంపబడినప్పుడు, అతడు చేయుటకు – మరియు భూమిని కొట్టుటకూ, కప్పలనూ, ఈగలనూ, చీకటినీ, వడగండ్లనూ, వర్షమునూ, అగ్నినీ కలుగజేయుటకూ దేవుడతనికి సూచనలనూ అద్భుతములనూ యిచ్చెను – మరియు ఈ అద్భుతములన్నీ చేసిన తర్వాత, అతడు యెహోవాయొక్క హస్తముతో వారిని బయటికి నడిపించినప్పుడు – వాగ్దాన దేశమునకూ అతనికీ మధ్య ఒక గనిని అడ్డొచ్చిన కాలమొకటి వచ్చెను. మార్గంలో అడ్డంగా ఎఱ్ఱ సముద్రముండెను. వారు ఫరో సైన్యమునకూ, పర్వతములకూ, ఎడారులకూ మరియు ఎఱ్ఱ సముద్రమునకూ మధ్యన చుట్టబడిరి; అయితే మోషే ముందుకు కదిలి తన శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనెను – మట్టి రోడ్డు మీద నడిచినట్లుగా, (dry - shod) పొడిగా ఎఱ్ఱ సముద్రమును దాటెను. ''నీవు శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొందువు'' దేవుడలా చెప్పెను, అది చాలు.

32. ఆ తర్వాత కొద్ది సంవత్సరాలకి శ్రమలు వచ్చినప్పుడు సంఘం అస్తవ్యస్తమైపోయింది; ఏదైనా ఒకటి జరగాల్సినట్లుగా జరుగకపోతే, ఒక సంఘంలోని ప్రజలు అలా అవ్వటం చాలా సులువు. దేవుడు దానినలా చేస్తాడు. దేవుడు సంఘంలోనికి ఉద్రిక్తలు తీసుకొస్తాడు, ''ఏలయనగా దేవుని యొద్దకు వచ్చు ప్రతి కుమారుడూ శోధించబడి, రుజువు చేయబడి, పరీక్షించబడవలెను.'' వ్యాధి నిన్ను మొత్తుటకు ఆయన అనుమతించును. నిన్ను పరీక్షించి, రుజువు చేసి, నువ్వు నిజముగా అబ్రహాము సంతతివని లోకానికి చూపించుటకై ఆయన రోగమును నీ మీదికి రానిచ్చును. ఆయన సొంత చిత్తమును బట్టి ఆయన దానిని అనుమతించును. ఆయన ఉపద్రవములను అనుమతించును, స్నేహితులు నీకు విరోధముగా తిరుగుటను ఆయన అనుమతించును. ఆయన వీటన్నిటినీ అనుమతించును, మరియు నిన్ను శోధించుటకై ఆయన దెయ్యమును (అపవాదిని) విడిచిపెట్టును, మరియు వాడు నీ ప్రాణము తీసికొనుట తప్ప మిగిలినవన్నీ చేయును. వాడు నిన్ను రోగ శయ్య పైకి విసరగలడు; నీ పొరుగు వానిని నీకు విరోధముగా త్రిప్పగలడు; వాడు దాదాపు ఏమైనా చెయ్యగలడు, మరియు వాడు అది చేయుట దేవుని చిత్తమే. అది మనకు బంగారం కంటే విలువైనదని మనకు బోధించబడినది.

33. ఇస్సాకుతో కొండమీదనున్న అబ్రహాము సంగతేంటి, వాగ్దానము అతడికియ్యబడెను; మరి తన విధేయత వలన, తన జ్ఞానము వలన, యెహోవా యందలి తన విశ్వాసము వలన; దానివలననే, కేవలం దాని వలననే దేవుడు క్రిందికి చూసి, ''అతడి సంతతి గనినిని స్వాధీనపరచుకొనును. ఈ సంగతులను జరిగించునని నా తోడని ప్రమాణము చేసియున్నా''ననెను. ఒకని తోడని ఆయన ప్రమాణము చేయుటకు అంతకంటే గొప్పవాడు లేడు, అయితే ఆయన తనతోడని తనను బట్టి తానే ప్రమాణము చేసెను. అంతట, ఆయన అబ్రహామును ఆఖరి ఘట్టము వరకూ పరీక్షించినయెడల; ఆయన నిన్నూ నన్నూ కూడా ఆ చివరి క్షణము వరకూ పరీక్షించవలసియున్నది – సమస్తమూ నీ నుండి దూరమై, నీవు ఒంటిరిగా నిలువవలసిన, ఆ నిర్ణయ కాలము (నిర్ణయము తీసికొనవలసిన సమయము) వరకూ. హల్లెలూయా. అదీ సంగతి.

34. ఒంటరిగా నిలబడు. ఆ బయటికి నడిచి, ''ఆయన నన్ను నరికేసినా నేనాయనను నమ్ముతా''నని చెప్పు. అదీ అబ్రహాము సంతానము. వాగ్దానము నిచ్చునది ఆయన. మిగిలినవారు ఏమి చెప్పినా అనవసరం, వారు ఏమి చేసినా అనవసరం – ''నేనూ నా యింటివారూ యెహోవాను సేవించెదము.'' అన్నాడు... ఆ అనుభవంలో ఏమీ లేదు, అది వట్టి ఉద్రేకమని మిగిలినవారంటే – ''నేనూ నా యింటివారూ యెహోవాను సేవించెదము.'' సరిగ్గా యిక్కడే నేను పాలు తరపున నిలబడి, ''మతభేదమనబడిన ఈ మార్గముననే నేను మన పితరుల దేవుని ఆరాధించుచున్నా''నని చెప్పగోరుచున్నాను. సంఘములోనికి ప్రగల్భాలు పలికేవారు (tattlers) వచ్చినప్పటికీ, సంఘములోనికి వక్రీకరించువారు



78. ఇప్పుడు, నేనిది చెప్పటం మంచిది, అయినా, ఈ కూటములు ఎలా జరుగు తాయనేది మీరందరూ వినే ఉంటారు, మీరు విన్నారా? జనులందరూ కూటములకు వచ్చినవారేనా? చూడండి, మన ప్రభువైన యేసు ఈ భూమిపై ఉన్నప్పుడు, తాను స్వస్థపరచువాడనని ఆయన చెప్పుకోలేదు. నిశ్చయముగా ఆయన అబ్రహాముయొక్క సంతతియై యుండి ఆ వాగ్దానమును తనతో కలిగియుండెను. తండ్రి చూపించేంత వరకూ తానేమీ చేయలేదని ఆయన చెప్పెను. అది నిజమేనా? ''ఏమి చేయవలెనో తండ్రి నాకు చూపించు వరకూ నేనేమీ చేయలే''నని ఆయన చెప్పెను. మరియు ఆయన దానిని... ద్వారా చూసెను. ''తండ్రి నాకు చెప్పేంత వరకూ'' కాదు; ''తండ్రి నాకు చూపించేంత వరకూ.'' పరి. యోహాను 5:19, ''తండ్రి ఏది చేయుట నేను చూతునో, కుమారుడునూ దానిని ఆలాగే చేయును.''

79. ఇప్పుడు, ఆయన వచ్చినప్పుడు, ఆయన పరిచర్య ప్రారంభములో, ఆయన తీసుకెళ్ళబడిన తర్వాత -- ఆత్మీయముగా మాట్లాడినట్లైతే ఆయన దావీదు సంతానమని మనము కనుగొనుచున్నాము -- యోహాను బాప్తిస్మము యొద్ద పరిశుద్ధాత్మ ఆయన పైకి దిగివచ్చినప్పుడు ఆయన మెస్సీయా అయ్యెను. యిప్పుడు గుర్తుంచుకోండి, ఆయన జన్మించినప్పుడు ఆయన దేవుని కుమారుడు. ఆయన కన్యక ద్వారా జన్మించిన దేవుని కుమారుడు. కాని ఆయన మెస్సీయా ఎప్పుడయ్యెను, అది పరిశుద్ధాత్మ ఆయన మీదికి దిగి వచ్చినప్పుడే, ఎందుకంటే ''మెస్సీయా'' అనగా ''అభిషేకించబడినవాడు'' చూశారా? ఆ పరిశుద్ధాత్మ ఆయన పైకి వచ్చినప్పుడు, ఆయన ఆ అభిషిక్తుడయ్యెను. గొఱ్ఱెపిల్ల మరియు పావురముల గురించి నేను బోధించుటను మీరు విన్నారు. తర్వాత మనము... కనుగొనుచున్నాము. ఆయన నలభై రోజుల శోధన తర్వాత, బయటికి వచ్చెను.

80. మరియు ఆయన పరిచర్య ఎలా ప్రారంభమై ఎలా ముగిసినది? ఆయన పరిచర్యలో, ఆండ్రియ అను పేరుగల ఒకడు, మృత్యుకారుడైన తన సహోదరుడగు సీమోనును కనుగోని యేసు నొద్దకు తీసికొని వచ్చెనని కనుగొనుచున్నాము. మరియు, ''నీ పేరు సీమోను. నీ తండ్రి పేరు యోనా. యికపై నీవు పేతురు అనబడుదువు. దానర్థం 'చిన్న రాయి' '', అని యేసు అతనితో చెప్పెను. అది మీకు గుర్తుందా? మరియు యేసు తనతో చెప్పిన దానిని గూర్చి ఈ వ్యక్తి ఎంతో ఆశ్చర్యపోయెను. యిప్పుడు, మెస్సీయా అది చేయవలసియుండెనా? అది తెలిసినవారెంతమంది, ''ఆమెన్'' అనండి. ఆయన ఆ దేవ – ప్రవక్తగా ఉండవల్సియున్నది. అవునయ్యా. ''ప్రభువైన మీ దేవుడు నావంటి ఒక ప్రవక్తను మీ మధ్య లేపును. ఆ ప్రవక్తను విననివాడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడు''నని మోషే చెప్పెను.

81. ఆయన... ఆ తర్వాత, యిప్పుడు మనం కనుగొనుచున్నాము. ఆయన తన సొంతవారియొద్దకు వచ్చెను. వారెవరు? స్వభావసిద్ధమైన యూదులు. మరియు తన

యిబ్బందుల నుంచీ స్వస్థత పొందుదురు గాక. దీనిని మేము యేసు నామములో అడుగుచున్నాము. ఆమేన్.

74. టెడ్డీ, నీవు మౌనంగా మరియు మెల్లగా, *''కేవలం నమ్ము''* పాటను వాయిస్తావా. మరియు యిప్పుడు... ఏంటి? వారు ఒకటి నుంచి మొదలుపెట్టవచ్చునా? నంబర్ 1, ప్రార్థనా కార్డు. 1,2,3,4,5,6,7,8,9 మరియు 10, లేక అక్కడ ఉన్నదేదో అది. సరే. నీవు లేవగల్గినట్లైతే, నిశ్శబ్దంగా ఇటు ప్రక్కకు రాగలవా? హూ! మనం నెంబర్ 1, నెంబర్ 2 చూద్దాం. ప్రార్థనా కార్డు నెంబర్ 1 ఎవరి దగ్గరుంది? హు? నెంబర్ 2? సరేనయ్యా. నెంబర్ 3, నెంబర్ 1, నెంబర్ 2. ఒకటో నెంబర్ ప్రార్థనా కార్డు ఎవరియొద్ద ఉన్నది? హు? నెంబర్ 2? సరేనయ్యా. నెంబర్ 3, నెంబర్ 4, నెంబర్ 5, నెంబర్ 6, నెంబర్ 7, నెంబర్ 8, నెంబర్ 9, నెంబర్ 10.

75. వారు వచ్చి వారి స్థానాల్లో నిల్చుంటుండగా, మీలో మిగిలిన వారిని నేను ఈ ప్రశ్న అడగదల్చుకున్నాను. ఎంతమంది.... యిక్కడ రోగులైన వారిలో టేబర్నికల్ జనులెవరైనా ఉన్నారా? టేబర్నికల్ జనులు, మీ చేతిని పైకెత్తండి. దాదాపు ఐదు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది లేక తొమ్మిది చేతులు. టేబర్నికల్ వారు కాక, మా మధ్యకు క్రొత్తగా వచ్చినవారెవరైనా ఉంటే, మీరు ఆరాధన ముగిసిన తర్వాత వచ్చియుండుట వలన మీ వద్ద ప్రార్థనా కార్డు లేకపోయినా సరే, మీ చేతిని పైకెత్తుతారా? ఈ టేబర్నికల్‌కి రాని వారిలో, దేవుని అవసరం ఉన్నవారెవరైనా. మీకు వ్యాధి ఉండి, ప్రార్థనా కార్డు లేక, ప్రార్థనలో జ్ఞాపకం చేసికొనబడుగోరుచున్న, లేబర్నికల్ సభ్యులు కానివారెవరైనా. ప్రతి వ్యక్తీ, దయచేసి మీ చేతిని పైకెత్తెదరా? సరే. అది మంచిది. సరే.

76. కొద్ది నిమిషాల పాటు మీరెంత శ్రద్ధగా ఉండగలరో అంత శ్రద్ధగా ఉండమని యిప్పుడు నేను మిమ్మల్ని కోరుచున్నాను; ఆ తర్వాత మనం నేరుగా మొదలుపెడదాం. బిల్లీ, యిప్పుడు నీకు అక్కడ ఎంత చోటుందో చూద్దాం? సరే, అది... నెంబర్ 10 అక్కడ ఉన్నారా? నేను ఒకటి నుంచి 10 వరకూ పిలిచాను. 11, 12, 13, 14, 15, యిప్పుడు వారిని నిలబడనివ్వు. వారి నెంబర్లు 10,11,12,13,14,15, అయితే, వారిని నిలబడనివ్వు. సరే, 1,2,3,4,5,6,7,8,9,10,11,12. ఒకటి నుండి పదిహేను లోపు వారు దాదాపు యిద్దరు తక్కువయ్యారు. (బ్రాన్హాం సహోదరుడు మెల్లగా లెక్కించుచున్నారు – సంపా.) 15,16,17,18,19,20.

77. ఓ, ఒక్క నిమిషం ఆగండి. టేబర్నికల్‌కి చెందని వారికి మాత్రమే ప్రార్థనా కార్డు లివ్వమని నేనతడికి చెప్పాను. అది నిజం (చూశారా), ఎందుకంటే అది (చూశారా?) విపేచన యగును. ''ఈ జనులు టేబర్నికల్‌కి వచ్చువారు,'' అని జనం అంటారు. చూడండి, నేను మీకు చెప్పుచున్నాను... యింతకు ముందెప్పుడు యిక్కడికి రానివారెంత మంది? మీ చేతులు చూడనివ్వండి. యింతకు ముందెప్పుడూ నా కూటములలో ఒకదానికైనను రానివారు... యిప్పుడు, సరే, ఒక్క నిమిషం, బ్రదర్ టెడ్డీ.



వచ్చినప్పటికీ, అన్నిరకాల అబద్ధ ప్రవక్తలూ ఉన్నప్పటికీ, సంఘములోని జనుల మధ్యకు ప్రతి విషయమూ వచ్చినప్పటికీ, మరియు పొరుగునా, యింకా ప్రతి విషయములో – కాని నేనునూ నా యింటివారు ప్రభువును సేవించెదము. వారందరూ రావటం మానేసినా, సంఘం చల్లబడి, జడమై పోయినా (indifferent, స్పందనలేనిది) – నేనూ నా యింటివారూ, మేము ప్రభువును సేవించెదము. ఒకరికొకరు ప్రార్థన చేయబడి స్వస్థపడకపోయిననూ దానితో దీనికేం సంబంధం లేదు – ఎందుకంటే నేను నా యింటివారూ యెహోవాను సేవించెదము. ఆ పరీక్షలూ మరియు శ్రమలు...

35. మనుష్యులు తప్పిపోనివారు కాదు, కాని దేవుడు తప్పుచేయడు. మనిషి, నీవొక మనిషిపై నీ దృష్టినుంచుము, అతడు తప్పుచేయును. ఉద్దేశ్యపూర్వకంగా కాకపోవచ్చును, కాని అతడు అది చేయును. నీ విశ్వాసమును మనిషినుంచి విదిలించివేయుటకై, అతడు ఆలాగు చేయుటను దేవుడు అనుమతించును. మన విశ్వాసము మనిషియొక్క జ్ఞానమందు లేదు కాని, యేసు క్రీస్తుయొక్క పునరుత్థాన శక్తియందున్నది. అబ్రహాముయొక్క నిజ సంతానము తన వాగ్దానమును అక్కడే విశ్రమింపజేయును, ఎందుకంటే పరిశుద్ధాత్మను పొందినప్పుడు మాత్రమే వారు అబ్రహాముయొక్క సంతతి కాగలరు. మరియు అబ్రహాము సందున్న అదే విశ్వాసము విశ్వాసిలోనికి వచ్చును. ఏది జరిగినప్పటికీ, లేక ఎంత విరుద్ధముగా ఉన్నప్పటికీ అనవసరం – విశ్వాసి సూటిగా నడచి వెళ్ళును.

36. వేగుల వారు వెనక్కి తిరిగి వచ్చి, ''ఓ, ప్రయత్నం చేయటం మూర్ఖత్వం. యింకా ముందుకు వెళ్ళటం అనవసరం, ఎందుకంటే అక్కడున్న ఆ జనులు ఉన్నతదేహులు, వారికి గొప్ప ప్రభుత్వములున్నవి, మరియు వారికి ఈటెలున్నవి, అంతెందుకు, వారి ప్రక్కన మనం మిడతల వలె అగుపడుచున్నాము,'' అన్నారు.

37. నాకు తెలియదు గాని, యెహోషువా ఒక చిన్న మరుగుజ్జుని (మూలభాషలో ''runt'' – చిన్న పందిపిల్ల) నేను నమ్ముచున్నాను, కొంచెం చిన్న, పొట్టి మనిషి, అతడొక చిన్నపెట్టెలాంటి దాని మీదికి దూకి, ''అయ్యలారా, సహోదరులారా, వారిని జయించుటకు కావల్సిన వారికంటే మనమెక్కువ,'' అని యిరవై లక్షలమందితో చెప్పుటను నేను చూడగలను. చూశారా? ఎందుకు? అక్కడ అబ్రహాము యొక్క విత్తనమొకటి యున్నది. దేవుడు ఆ వాగ్దానము నిచ్చెను. అది వారి సంపద. దేవుడు వాగ్దానము నిచ్చెను. వైరిపక్ష మేమైనప్పటికీ అనవసరం, ''దేవుడు దానిని మనకిచ్చెను గనుక మనం దానిని స్వాధీనపరచుకొనగలం,'' అని అబ్రహాముయొక్క నిజ సంతానము చెప్పెను.

38. ఈ ఉదయం నువ్వు అక్కడే నిలబడు. సజీవ దేవునియొక్క సంఘము అక్కడే నిలబడుతుంది. వేరెవరో ఏం చెప్పినా నేను లెక్కచేయను, డాక్టర్ ఏం చెప్పినా, ఏది ఏమైనా, అవిశ్వాసి ఏం చెప్పినా – త్రోవలో ఎదురయ్యే ప్రతిదానికీ, మనం దానిని మించిన వారమే. శత్రువు ఏదైనా లెక్కలేదు, దేవుడు వాగ్దానము చేసెను. అది వారిది, వారి స్వాస్థ్యము.

39. స్వస్థత నీ స్వాస్థ్యము; రక్షణ నీ స్వాస్థ్యము. పరిశుద్ధాత్మ నీ స్వాస్థ్యము. మరియు అది అలా కాదని దేశములోని వేలమంది గొప్ప బోధకులు చెప్పుచున్నారు. కాని అది ఆలాగేనని అబ్రహాముయొక్క సంతతికి తెలియును. వారు తిన్నగా లోనికి దూసుకెళ్ళి శత్రువుయొక్క గుపులు స్వాధీనపరచుకొందురు. వారది చేయుదురని దేవుడు చెప్పెను. అది ఒక వాగ్దానము కనుక వారు దానిని నమ్ముచున్నారు ''అతని సంతతి శత్రువుయొక్క గవినిని స్వాధీనపరచుకొనును.'' యిప్పుడు, పరీక్షలూ, శ్రమలగుండా వెళ్ళుదురు.

40. మరియు యెహోషువా అక్కడ నమ్మకముగా నిలబడెను. ''వారెంత పెద్దవారైనా నాకు లెక్కలేదు; వారి దగ్గర ఎలాంటి ఈటె ఉన్నా నేను లెక్కచేయను; వారి పట్టణముల గోడలు ఎంత ఎత్తున్నా, అది ఎంత గొప్పదైనా – ఆ ద్వారము దేవుని బిడ్డలయొక్క సంతతి చేత స్వాధీనపరచుకొనబడునని మన వాగ్దానము – మరియు మనం వారిని పట్టుకొనుటకు అక్కడికి వెళ్ళుచున్నాము. మనము వారిని మించినవారము.'' అని ఆ పొట్టివాడు చెప్పెను. ఓ, అదీ, ఆ నిజమైన సంతతి.

41. వారిలో శారీరక సంతతిగా జన్మించిన అనేకులు, ''దానిని మనము అసలు చేయలేము. అది ప్రయత్నం చేయవల్సిన అవసరం లేదు. వారు... మనకంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు; మనము వారికి సరితూగము; మనం ప్రతీదీ అయ్యున్నాము,'' అన్నారు. లేదు – అతడు – వారు కంటికి కన్పిస్తున్న దానిని చూశారు, మరియు యెహోషువ దేవుడు చెప్పిన దానిని చూశాడు.

42. అబ్రహాముయొక్క సంతతి భౌతికమైన సంగతులలో దేనినీ చూడదు. వారు ప్రభువు చెప్పిన దానిని చూచెదరు. అదే వాగ్దానము. అబ్రహాము భౌతికమైన వాటిని చూసినయెడల యేమగును – నూరేళ్ళ వయస్సున్న ఆ స్త్రీని, ఆమెకు తొంభై, మరియు వందేళ్ళ వయస్సున్న తననూ చూసుకొనినయెడల – మరియు ఆమె ఒక చిన్న బాలికగానూ, అతడొక చిన్న బాలునిగానూ ఉన్నప్పటినుండీ ఆమెతో జీవించినా సంతతి కలుగలేదు? అతడు ఆ సంగతులను చూడలేదు. అవి లేనట్లుగానే అతడు చూసెనని అతడు చెప్పెను, ఏలయనగా అతడు దేవుడు చెప్పిన దానిని మాత్రమే చూసెను. ''అబ్రహామా, నేను నిన్ను దీవించి శారా ద్వారా నీకొక సంతానము నిచ్చెదను.'' మరియు అతడు దానిని నమ్మెను. నీవు ప్రత్యర్థి వైపు చూడొద్దు; మనము దేవుడు చెప్పినదానిని చూచెదము. దేవుడు దానిని చెప్పాడు; అది చాలు.

43. అయితే యొర్దాను యొద్దకు వచ్చినప్పుడు, యెహోషువ సైన్యాధిపతిగా నియమించబడినప్పుడు; వారు నీటి ఒడ్డునకు వచ్చి అవలనున్న యెరికోను చూడగల్గిరి – అయితే యెహోషువ తన సైన్యమును సిద్ధపరచుకున్నప్పుడు వారి మార్గములో ఒక గవిని యుండెను మరియు ఆ గవిని పేరు యొర్దాను. అయితే దేవుని వాగ్దానము ప్రతి



71. ఈ ఉదయం అతడు ప్రార్థనా కార్డులు పంచిపెట్టాడా... యిప్పుడు నేను నమ్ముతున్నాను. టేబర్నికల్‌కి జనులు తప్ప ఎవరూ లేకపోతే ప్రార్థనా కార్డులు యివ్వొద్దనీ, ఈ ద్వారములో క్రొత్తవారు పది, పదిహేను లేక కొందరు ఉన్నట్లయితే వారికొరకై ప్రార్థించుట కొరకు ప్రార్థనా కార్డులు పంచిపెట్టమనీ నేనతనితో చెప్పాను. ఈ ఉదయం మాతో ఉన్న క్రొత్తవారెంతమంది, మీ చెయ్యి ఎత్తండి? ఓ, నిశ్చయంగా వారు పదిహేను లేక యిరవైమంది ఉన్నారు. సరే. మనం ఈ ప్రార్థనా కార్డులను క్రమంలో ఉంచి, వారిని వేదిక యొద్దకు తీసుకొద్దాం. చూడండి, నేను టేబర్నికల్ జనుల గురించి చెప్పుటకు కారణం, వారు యిక్కడి వారు.

72. వివేచన, గుర్తుంచుకోండి, నేను దీనిని చెప్పున్నాను; వివేచన త్వరలో ముగింపుకు చేరుకొనును. ఆ మార్గంలో అది మరింత గొప్పగా, మరింత శ్రేష్ఠంగా ఉండును. అక్కడ అది ఉండెను, అది నాకు తెలుసు. చూడండి, నిన్న, మరియు అంతకు ముందు రోజూ అది జరిగినప్పుడు, నాతో నిలబడియున్న యిద్దరు సహోదరుల పైపు నేను యిప్పుడు చూస్తున్నాను. (చూశారా?). మరియు యిప్పుడది వరుసగా మూడు సార్లు జరిగినది. అది యిప్పుడే సమీపముగా ఉన్నదనుటకు ఒక ధృవీకరణ (చూశారా?), జరగటానికి సిద్ధంగా ఉన్నది.

73. ఇప్పుడు, ప్రభువా, నీవు దేవుడవు, మరియు మేము నీ సేవకులము. నీ వాక్యము కొరకు, మరియు మా హృదయములను దీవించిన మీ పరిశుద్ధాత్మ కొరకూ, మీకు మేము కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. మరియు యిప్పుడు, మేము సంతోషంగా ఉన్నాము: మేము జయశాలులమని యెరిగి యిక్కడ కూర్చొనియున్నాము. ఇప్పటికే మేము శత్రువుయొక్క గవులన్నీ స్వాధీనపరచుకొనియున్నాము. అది మాకు ఇయ్యబడినది, మరియు మా చేతిలో అసలైన తాళం చెవి (master key) యున్నది. యేసు క్రీస్తుయొక్క నామము శత్రువుయొక్క ప్రతి గవినినీ మూయును (un-open). ఈ తాళం చెవి తీసుకో, యేసు నామమనే ఈ తాళం చెవి తీసుకొని, ఏ వాగ్దానానికైనా నిన్ను దూరం చేస్తూ బంధించిన శత్రువుయొక్క ప్రతి గవినినీ మూసెయ్. మరియు దేవా, ఈ ఉదయం ఈ తాళం చెవితో, యేసు నామములో, రోగులూ మరియు వ్యాధిగ్రస్తుల ద్వారములు తెరవటానికి మేము వస్తున్నాం. ఏలయనగా ఆయన వాక్యములో, ''నా నామములో వారు దెయ్యములను వెళ్ళగొట్టుదురు. వారు క్రొత్త భాషలలో మాట్లాడుదురు. ఒకవేళ వారు సర్పములను పట్టుకొన్నట్లైతే, లేక విషకరమైనదేమైనా త్రాగినా, అది వారికి హానిచేయదు. వారు రోగులపై చేతులుంచినప్పుడు వారు కోలుకుందురు'' అని వ్రాయబడి యున్నది. ఆ విషయములు నిజమని మేమెరుగుదుము. మరియు ప్రభువా, ఈ ఉదయం, ఈ ప్రజలు, శరీరధారియై మా మధ్య నివసించుచున్న వాక్యముయొక్క ప్రత్యక్షతను చూడగల్గుట ద్వారా, ఆయన మా అతిక్రమముల నిమిత్తము గాయపరచబడెననీ, ఆయన పొందిన గాయముల చేత మేము స్వస్థపరచబడితిమనీ గ్రహించి, వారు దానిని అంగీకరించి,

గనినియొద్ద చెల్లును. అది ఏ ద్వారమైనప్పటికీ, దేవుని వాగ్దానము నిజమగును (నెరవేరును). ''అతడు తన శత్రువుయొక్క గవునులను స్వాధీనపరచుకొనును'' అది చాలు. ఆ ఉదయం అతడు యొర్దాను యొద్దకు వచ్చినప్పుడు, బహుశా, దెయ్యము ప్రతి చోటా తుఫాను మేఘాలు కమ్మింపజేసియుండును, ఆ పెద్ద పాత బురద నీరు దొర్లుకుంటూ వచ్చియుండును, ఒక వరద వలన పొలములు తుడిచిపెట్టుకుపోయి యుండునని నేను నమ్మబోవుచున్నాను. కాని యెహోషువ, ''మీరు దేవుని మహిమను చూచెదరు; సిద్ధపడుడి,'' అని చెప్పెను. మరియు వారు తమను తాను పరిశుద్ధపరచుకొని సిద్ధపడిరి, సమస్తమూ విరోధముగా అగుపడు సమయములో సిద్ధపడుట. అయితే వారు, ''నేను అతనికి గనినిని యిచ్చెదను'' అని దేవుడు ప్రమాణము చేసినట్టి అబ్రహాము సంతతి వారు. అతడు యొర్దాను యొద్దకు వచ్చెను; అది అతడి గనిని, అతడు దానిని స్వాధీనపరచుకొనెను.

44. ఒకానొక ఉదయం నేను కూడా ఆ చివరి గనిని యొద్దకు రావల్సియున్నది. నీవు కూడా యొర్దాను యొద్దకు రావలిసియున్నది, అయితే అబ్రహాము సంతతి గనినిని స్వాధీనపరచుకొనును. అది ఏమైనప్పటికీ, అతడు శత్రువుయొక్క ప్రతి గనినీ స్వాధీనపరచుకొనును.

45. వారందరూ గొప్ప మనుష్యులు, వారు క్రమములో చనిపోయిరి. అయితే చివరికి ఒకరోజున యూదా బెత్లెహేములో, ఆ రాజ సంతానము పుట్టెను, మిగిలిన వారందరూ ఈ సంతానముయొక్క ఛాయలు. ఈ రాజ సంతానము ఒక మనుష్యుని వలన జన్మించ లేదు గాని, ఆయన ఒక కన్యక ద్వారా జన్మించెను – మరణమునూ పాతాళమునూ జయించు శక్తిని తన నరములలో కలిగియుండెను. దేవుడొక వాగ్దానము చేసెను. ఒక సాధారణ మానవుడు దానిని చేయలేడు కాని దేవుడొక వాగ్దానము చేసినట్లైతే – కొన్ని నిమిషాల క్రితం అబ్రహాము యెదుట ఉన్న అదే దేవుడాయన – యెహోవా యీరే, గనినిని స్వాధీనపరచుకొనుటకు ప్రభువే మార్గమేర్పరచును. దానిని మనం ఎలా చేయబోతున్నాం? యెహోషువా చనిపోయెను, మోషే చనిపోయెను, వారిలో మిగిలినవారూ చనిపోయిరి, కాని దేవుడు, ''అతడు శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొను''నని చెప్పెను. అతడు మరణమునెలా స్వాధీనపరచుకొనబోవుచున్నాడు? పనులు చేయుటకు ఆయనకొక మార్గమున్నది. ''అతడు తన శత్రువుయొక్క గవునులను స్వాధీనపరచు కొనును.''

46. ఆ రాజ సంతానము జన్మించెను. మనవలె ప్రతి విధముగానూ అతడు శోధించ బడెను. మీరు శోధింపబడవలసిన విధముగానే, ఆయన కూడా యుండెను. ఆయన పరిశుద్ధాత్మను పొందిన తర్వాత, వెంటనే ఆ దెయ్యము ఆయనను తీసికొని నలభై దినములూ నలభై రాత్రులూ ఆయనను శోధించుటకై అరణ్యమునకు కొనిపోయెను. మరియు ఆయన బయటికి వచ్చినప్పుడు... ఆయన మరణించినప్పుడు వాళ్ళు ఆయన చేతులలో మేకులు కొట్టి, ఆయన ముఖము పై ఉమ్మివేసిరి. ఆయన ప్రతి



68. మరియు, ఆయన జయించెను గనుక నీవు జయించనక్కర్లేదు. నీవు చేయవల్సిన ఒకేఒక్కటి అక్కడికెళ్ళి ద్వారంలో నిలబడి, ''ఇది నాది. ఇది నాది. నా రక్షణ, దేవుడు దీనిని నాకిచ్చాడు. నాకు పరిశుద్ధాత్మ కావాలంటే, దేవుడు దానిని నాకిచ్చెను. వాగ్దానము నాకునూ, మన పిల్లలకూ, దూరస్థులందరికీ, ప్రభువు పిలచినవారందరికీ.'' అనటమే. అందుకే నేను కేవలం నిలిచి...

69. విసేచన మరియు మొదలైనవాటితో ఉన్న నా ఈ పరిచర్య, యిది యిక త్వరలో ముగిసిపోవును. ఓ, యిది ఎల్లప్పుడూ ఉంటుంది కానీ, యిది త్వరలో ముగిసిపోతుంది, ఎందుకంటే యింతకంటే ఒక గొప్పదానిలోనికి వెళ్ళుచున్నాము. చూశారా? ఇది పైకి వెళ్ళుచున్నది; చెయ్యిపట్టుకొనుట నుండి విసేచనకు, మరియు యిప్పుడు మరొకటి చేయుటకు సిద్ధపడుచున్నది. చూశారా? దీనిని చూశారా? దీనిని చూసి యిది నిజమని తెలిసికొనండి. చూశారా? అది నిజమనీ, మరియు అది యింకా గొప్పగా, యింకా పైకి, యింకా మేలుకై ఎదుగుననీ నాకు తెలుసు. నిశ్చయంగా. ఎందుకు, ఆయన దానిని వాగ్దానము చేసెను; మరియు ఆయన వాగ్దానము చేసిన దానిని ఆయన చేయును. తన వాగ్దానమందు ఆయన విఫలము కానేరడు. మరియు అదేంటి? నీ కొరకు ఆయన ఆ గనినిది స్వాధీనపరచుకొనెనని నీకు తెలియజేయుటకై, నీతో సదా జీవించియున్న ఆయన సన్నిధి.

70. ఆయన రాజ సంతానమై యుండెను; ఆయన తప్ప వేరెవ్వరూ ఆ గవునులు స్వాధీనపరచుకొనలేరు.ఆ వెనుక ఉన్నవారందరూ ఆయన రాకడయొక్క నీడలు, అయితే ఆయన వచ్చినప్పుడు పోరాటమంతటినీ ముగించెను. గెత్సెమెనె యొద్ద, మరియు కల్వరియొద్ద పోరాటము ముగించబడినది. మరియు యిప్పుడు మనము జయశాలులుగా (విజేతలుగా) నిలబడియున్నాము. చూడండి, చేయుటకు పోరాటమేమీ లేదు. మనం, పోరాటం ముగిసినది, అది మన సొంతమంతే.

తన చేతిని పైకెత్తి, ''అతని సంతతి శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనునని నన్ను బట్టి నేను ప్రమాణము చేయుచున్న''నని చెప్పిన మన తండ్రియైన దేవుని ద్వారా, దాని విషయమై యివ్వబడిన హక్కు పత్రము, ఒక ధ్రాయబడిన సంచకరువు (guarantee). మరియు అది యిక్కడ ఉన్నది; అది యిప్పటికే తీసికొనబడినది. ''మన అతిక్రమముల కొరకు ఆయన గాయపరచబడెను; ఆయన పొందిన గాయముల చేత మనము స్వస్థపరచబడితిమి.'' అది యిప్పటికే చేయబడినది. అది ముగించబడిన క్రియ, మనము దానిని పొందియున్నాము. ''మరియు నేను చేయు క్రియలు మీరునూ చేసెదరు.'' ఈ ఉదయం ఆ రాజు మనతో ఉన్నాడు. ఆయన గొప్ప ఆశీర్వాదములు, ఆ పరిశుద్ధాత్మ మనపై కదలాడుట... ఆ మహిమకరమైన అనుభూతిని అనుభూతి చెందుట, అది ఖచ్చితంగా దేవుని వాక్యముయొక్క క్రమములో ఉన్నదని ఎరిగియుండుట; దేవుడు మన తండ్రియని తెలిసికొనుట ఒక అద్భుతమైన ఆదరణనిచ్చును.

రోగమునూ అనుభవించెను. అయితే ఆయన ఈ భూమిపై ఉన్నప్పుడు, తాను రోగమును జయించగలనని ఆయన రుజువుచేసెను. పేతురు భార్యయొక్క తల్లి జ్వరముతో (palsy) ఉన్నప్పుడు, ఆయన ఆమె చేతిని ముట్టగా ఆ జ్వరము ఆమెను విడిచి వెళ్ళెను. ఆ గనిని యొద్ద కుష్టవాడు, ''అపరిశుద్ధుడను. అపరిశుద్ధుడను. నీ చిత్తమైతే నీవు నన్ను పూర్ణునిగా చేయగల''వన్నప్పుడు.

47. ''నాకిష్టమే, నీవు పూర్ణుడవగు''మని ఆయన చెప్పెను. ఆయన జయించి కుష్టరోగముయొక్క గనిని స్వాధీనపరచుకొనెను. ఆయన జ్వరముల గనిని స్వాధీనపరచుకొనెను. ప్రతి స్వభావమూ ఆయనకు లోబడునట్లు ఆయన చేసెను. ఆయన అబ్రహాముయొక్క సంతానమైయుండెను; వాగ్దానము ఎవరికైతే చేయబడెనో ఆ రాజ సంతానము – ఆయన వలననే అబ్రహామునకూ, మరియు అతడు మొదలుకొని రాజ సంతానము వరకూ, యింకా ఆయన తర్వాతి వారందరికీ. దేవుని వాగ్దానము నిజము.

48. ఆయన వ్యాధిని జయించెను, ఆయన శోధనను జయించెను. శత్రువు ఆయన ముఖము పై ఉమ్మివేసి, ఆయన చెంపపై కొట్టినప్పుడు, ఆయన తన రెండవ చెంప చూపించెను. వారు ఆయన ముఖము నుండి గడ్డమును లాగి ఆయన పై ఉమ్మివేసినప్పుడు, ఆయన తిరిగి వ్యవసపడలేదు (విసుక్కోలేదు). ఆయన శోధనయొక్క గనిని జయించి దానిని స్వాధీనపరచుకొనెను.

అలా ఉండగా, ''నా కోపం నన్నలా చెయ్యనివ్వ''దని నువ్వంటావు. అబ్రహాము యొక్క సంతానమా, అవునయ్యా, ఆయన దానిని నీ కొరకు జయించెను.

49. మరియు ఆయన విసిగించబడినప్పుడు, ఆయన తిరిగి కోపపడలేదు. ఆయన పరిహసించబడినప్పుడు, ఆయన మౌనము వహించెను. ఆయన దెయ్యమని పిలువ బడినప్పుడు, ఆయన మౌనము వహించెను. ఆయనకు ఒకే పని యుండెను, మరియు ఆది ఆ తండ్రి పని, ఆయన దానిని చేయుచూ కొనసాగెను. ఆఖరికి వారాయనను ఒక శిలువ యొద్దకు తీసుకెళ్ళారు. మృత్యువు ఆయనను ఎదుర్కొనవలసి వచ్చెను. వారిలో మిగిలినవారందరూ, సముద్రములనూ, ప్రకృతినీ, సింహములనూ, అగ్నినీ, ప్రతిదానినీ జయించిరి – చావును తప్ప. అయితే, తన మెదడులో, తన నరాల్లో చావును జయించే శక్తి మనలుతున్న ఒకడు యిక్కడుండెను. కావున వారు, ఆయన చేతులను తీసికొని, సాగదీసి, మేకులతో ఆయనను ఒక శిలువకు కొట్టిరి. వారాయనను కొట్టి, ఆయన ఎముకలు కనపడునట్లుగా చీరివేసిరి. అయితే ఆయన చేసినప్పుడు, వారు చేయగల్గినదంతా చేసినప్పుడు, మరణమాయనను తాకి, ''యిప్పుడు, యెహోషువాను స్వాధీనపరచు కున్నట్లుగా నేను, నిన్ను స్వాధీనపరచుకుంటాను. దానియేలును స్వాధీనపరచుకున్నట్లుగా



వారికి తెలియజేయుము. ప్రభువా, బహుశా అది వ్యాధి, రోగము కావచ్చును; వారు ఆ గనినిని స్వాధీనపరచుకొనగలరు: ''ఎందుచేతనంటే, మా అతిక్రమములకొరకు ఆయన గాయపరచబడెను, మా అక్రమముల కొరకు ఆయన కొట్టబడెను; మా సమాధానము చేత మేము స్వస్థపరచబడితిమి.'' ఈ ఉదయం మేము జయశాలులమైయున్నాము. దీనిని అనుగ్రహించండి ప్రభువా. దానంతటికీ అదనంగా, ఆయన ద్వారా చేయబడిన ఆ గొప్ప పని, ఆయన యింకా మాతో ఉండుట. అది తాను చేసెదనని ఆయన వాగ్దానము చేసెను. ''కొద్దికాలమైన తర్వాత లోకము నన్ను చూడనేరదు, అయినా నేను యుగాంతము వరకూ మీతోను, యింకా మీ యందును, ఉంటాను గనుక మీరు నన్ను చూచెదరు.'' తండ్రీ, ఈ ఉదయం, ప్రతిఒక్కరికీ నిన్ను నీవు బయలుపరచుకొనుమని నేను ప్రార్థించు చున్నాను. ఏలయనగా, దీనిని మేము యేసు నామంలో అడుగుచున్నాము. ఆమేన్.

66. ఇది నిజమని మీరు నమ్ముచున్నారా, ఇది నిజమని ఖచ్చితంగా నమ్ముతున్నారా, మీ హృదయంలో యిసుమంత సందేహం కూడా లేకుండా? యిప్పుడు దీనిని గుర్తుంచుకోండి, పరిశుద్ధాత్మయొక్క క్రియ ఎంత సామాన్యంగా ఉంటుందంటే, అది తెలివిగల బుర్రను గందరగోళపరుస్తుంది. ప్రతి... నాకున్న అత్యంత సామాన్యమైన విషయములు. పరిశుద్ధాత్మ యిది చేయుట నేను చూశాను; అది అలా ఉండుటను నేనెందుకు ఆలోచించుట లేదని నేనంటాను. నేను నా సొంత మెదడుని వాడవలసివస్తే, ''సరే, అది సరికాజాలదు,'' అని నేనంటాను. కాని ప్రతిసారీ అది సరియైనదే. ఆయన అంత సామాన్యముగా పనులు చేయును. మరియు తన ప్రజలకు తనను తెలియపరచు కొనుటకు ఆయన క్రియలను చేయును. దేవుడు తన ప్రజలతో ఉన్నాడు. ఆయన తన ప్రజల మధ్య ఉన్నాడు. ఆయన వారిని ప్రేమించుచున్నాడు, వారి కొరకు పనిచేయగోరు చున్నాడు, వారికి సహాయము చేయగోరుచున్నాడు, కేవలం ఆయన ఏమి చేసెనో అదే తప్పు, ఏమి చేయనైయున్నాడో అది వారికి తెలుపగోరుట లేదు. ఆయన యిప్పటికే దానిని చేసియున్నాడు; అది నీది. అది నీకు చెందినది. అది ఆయన సంఘమునకు మన తండ్రియైన దేవునినుండి ఒక ఉచిత కానుక.

67. ఇప్పుడు, దానియేలు కాలంలో లాగా, హెబ్రీ బిడ్డల కాలంలో లాగా, యింకా ఈ ఉదయం మనం చెప్పుకున్న అనేకుల కాలాల్లో లాగా, తెలివిగల మెదడు ఎంతగా మెలికపడిపోతుందో కదా. చూడండి, ఆ గొప్ప తెలివిగల లోకాన్ని అధిగమించడం యిప్పుడెంత కష్టమో, ఆ దినమునా అంతే కష్టముగా ఉండెను. అది ఎల్లప్పుడూ శత్రువై యుండెను, వారు చూసే తీరూ వారి ఆధునిక శాస్త్రమూ మొదలైనవి, ఈ రోజు మెదడుకి ఎంత క్లిష్టంగా ఉన్నాయో, అప్పుడూ అంతే క్లిష్టంగా ఉండేవి. చూడండి, అది యిదే. అయితే, ''దేవుడు నిజం. దేవుడి మాట సత్యం,'' అని ధైర్యం చేసి నిలబడే వారు ఎల్లప్పుడూ ఉన్నారు.

నిన్ను స్వాధీనపరచుకుంటాను. నేను నిన్ను మరణించునట్లు చేయుదును గనుక నేనిది చేయుదు''ననెను.

50. మరియు సూర్యుడు తనను గూర్చి తాను సిగ్గుపడునట్లుగా ఆయన చనిపోయెను. ప్రకృతి సిగ్గునొంది పనిచేయలేకపోవునంతగా ఆయన చనిపోయెను. మధ్యాహ్న వేళ సూర్యుడస్తమించెను, నక్షత్రములు బయటికి రాలేదు. మధ్యాహ్న వేళ నీ ఎదుటనున్న చేతిని నీవు చూడలేనంతగా ధాతువులు (పంచ భూతములు) నల్లబడునట్లు ఆయన చనిపోయెను. ''ఆయనతో పాటు నేను కూడా చనిపోవుదును గాక,'' అని ప్రకృతి అనుటను నేనూహించుకోగలను.

51. సహోదరుడా, అప్పుడు ఆయన ప్రశస్తమైన ఆత్మని ఆ దెయ్యం (అపవాది) అడుగు లేని పాతాళపు అగాధముల లోనికి పంపించినది. అక్కడ గపునులు తెరుచుకున్నని, అయితే ఆయన మూడవ రోజు తిరిగి వచ్చెను, దానిని జయించెను. ఆమేన్. ''అతని సంతతి శత్రువు గనినిని స్వాధీనపరచుకొనును.'' మరణమును జయించెను, ఆయన నరకమును జయించెను; ఆ మొదటి ఈస్టరు ఉదయాన ఆయన సమాధిని జయించెను. మరియు యిప్పుడు, మనలను ప్రేమించిన ఆయన ద్వారా, జయశాలుల కంటే ఎక్కువై యున్నాము.

52. పెంతెకోస్తు దినాన, అన్యజనుల గుండా కొనసాగుటకై ఆయన పరిశుద్ధాత్మను పంపెను; ఒక వాగ్దాన సంతతిని బయటికి తీయుటకు, వెలివేయబడినవారైన అన్యజనుల కిచ్చుటకు, వారికి పరిశుద్ధాత్మనిచ్చుటకు, వారిని వాగ్దానము లోనికి తెచ్చుటకు. యిప్పుడు, సమస్త రోగములనూ జయించుటకు మనకు హక్కున్నది. మనము దానిని జయించనక్కర లేదు; అది యిప్పటికే జయించబడినది. మనము కేవలం వాగ్దానాన్ని స్వతంత్రించుకొని (మనకు చెందినదని ప్రకటించి (claim) – తర్జుమాదారుడు), వెళ్ళి దానిని తీసుకోవటమే. అది యిప్పటికే జయించబడినది. మరణము జయించబడినది; నరకం జయించబడినది; వ్యాధి జయించబడినది; శోధన జయించబడినది; దెయ్యములన్నియూ జయించబడినవి. నరకం జయించబడినది; మరణం జయించబడినది; ఆ సమాధి జయించబడినది. దానిని స్వాధీనపరచుకొనుచూ, మనము గనినియొద్ద నిలబడియున్నాము. ఒక్క గుండు కూడా పేల్చవల్సిన అవసరం లేదు. దాని వెల యిప్పటికే చెల్లించబడినది.

53. అతడి శత్రువు, అతడు తన శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనును. ఎంతమంది? పందల కోట్లమంది. అతడు తన శత్రువుయొక్క గనినిని, ప్రతి శత్రువుయొక్క గనినీ స్వాధీనపరచుకొనును. ఆయన మృతులలో నుండి లేచెను. ఆయన దానిని మనకిచ్చెను గనుక మనము దానిని స్వాధీనపరచుకొనియున్నాము. అది ఒక ఉచిత కానుక, మరియు అది మాత్రమే కాక, ఆయన చేసినదంతా; ప్రతి గనినీ జయించెను,



అవసరమున్నట్లైతే, మీ చేతిని యేసు వైపుకెత్తి, మీ హృదయంలో దానిని చెప్పెదరా. మీ హృదయంలో, ''ప్రభువా, మీకు నా అవసరం తెలుసు. 'అతడు శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొను'నని బైబిల్ చెప్పుచున్నదని ఈ ఉదయం నేను వినియున్నాను. నేను ఆ గనినిని స్వాధీనపరచుకొనుటకు వచ్చుచున్నాను. బహుశా నాకు కోపం ఉండవచ్చు, బహుశా నాకు పరిశుద్ధాత్మ అవసరమై యుండవచ్చు, పాపం నన్ను కట్టిపడేసింది. నాకు అవసరం ఉన్నది, అయితే యిప్పుడు నేను ఆ గనిని యొద్దకు వచ్చుచున్నాను. ఈ ఉదయం నేను దానిని తీసుకొనబోవుచున్నాను, నా గనినిని. నేను వస్తున్నాను గనుక నాకు దారివ్వు,'' అని అనుకోండి.

63. ఆశీర్వదించబడిన ప్రభువా, ఈ చేతులన్నింటినీ నీవు చూశావు, మరియు ఇది నీ వాక్యమని నీవెరుగుదువు ప్రభువా. నేను కేవలం లేఖనములను ఉటకించాను – బైబిల్ లోని వ్యక్తులు, ఏ విధంగా రాజ్యములను లోబరచుకొనిరో, నీతిక్రియలు జరిగించిరో, అగ్నిని, అగ్నియొక్క హింసను ఆర్పితిరో, ఖడ్గముయొక్క అంచునుండి ఎలా తప్పించుకున్నారో, ఎలా సింహాల నోళ్ళు మూయించారో, మరియు ఓ, స్త్రీలు ఏ విధంగా తమ మృతులను తిరిగి పొందితిరో, మరియు అనేక సంగతులు – ఎందుకంటే మీరు దానిని వాగ్దానము చేశారు. ఇది మీ వాగ్దానము, ''అతని సంతతి, అబ్రహామూ, నీ సంతతి శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనును.'' మరియు నీవు నీ వాగ్దానమును నిలబెట్టుకుంటావు.

64. ప్రభువా, వారి హృదయ వాంఛలను యిప్పుడు వారికిమ్ము. యిక్కడినుంచి వారు ఒక భిన్నమైన వ్యక్తిగా బయటికి వెళ్ళుదురు గాక. ఆ రాజ సంతానము వారికొరకు జయించెను గనుక వారు జయశాలులని ఎరిగి వారు వెళ్ళుదురు గాక. ఆ రాజరికపు రాజు, కన్యకకు జన్మించి ఆయన వచ్చినప్పుడు, మరణము మట్టుకు ఆయన ప్రతి శత్రువునూ జయించెను. కావున స్వయంగా మరణం కూడా అబ్రహాముయొక్క సంతతిని బెదిరించజాలదు. ఆఖరి శత్రువు ఆ రాజ్యములోనికి ప్రవేశించు ఆఖరి దేవుని బిడ్డయొక్క పాదముల క్రింద ఉంచబడిన తర్వాత, ఒక మహిమకరమైన శరీరంలో, మరింత మహిమకరమైన విధంగా తిరిగి వచ్చి, మేము భూమిని స్వతంత్రించుకొందుమను వాగ్దానము మాకు కలదు.

65. ప్రభువా, పాపులు తమ చేతులను వైకెత్తి యున్నట్లైతే వారిని రక్షించుము. వెనక్కి జారుతున్నవారికి, వారు దిగజారువారిగా ఉండవల్సిన అవసరం లేదని తెలియజేయండి. దిగజారుడు గనినిని అతడు స్వాధీనపరచుకొనగలడు. బహుశా ఆ కోపముగలవాడు, లేక ఒక బూతుల మురికి నాలుక, లేక ఒక మోహించు హృదయము, ఒక ధనాపేక్షగల ఒక హృదయము -- లేక ఒక మురికి సంగతి – ఆ గనినిని వారు స్వాధీనపరచుకొనగలరని

వ్యాధిని జయించి, ఆ గనిని స్వాధీనపరచుకొనెను. మనము చేయవలసినదల్లా, గని యొద్దకు వెళ్ళి, ''ఆ జయశాలియైన యేసు క్రీస్తు నామములో.'', అనుటయే. ఆమేన్.

54. చనిపోవలసిన సమయం వచ్చినప్పుడు, మరణము, ''అతడు తన మతమును వెనక్కి తీసికొనునట్లు నేను చేయుదును చూ''డన్నప్పుడు.

55. ''నజరేయుడైన యేసు క్రీస్తు నామములో, యోర్దానూ, వెనక్కి దొర్లు.'' అబ్రహాము యొక్క సంతతి గనిని స్వాధీనపరచుకొనును.

56. అంతెందుకు, వారు తన తలను ఖండించుటకు సిద్ధపడుతున్నప్పుడు, అబ్రహాముకు ఒక సంతతియైన పౌలు, ''మరణమా, నీ ముల్లెక్కడ? సమాధీ, నీ విజయ మెక్కడ? యేసు క్రీస్తు ద్వారా మాకు విజయము నిచ్చుచున్న దేవునికి కృతజ్ఞతలు,'' అనెను.

57. అతడు తన శత్రువుయొక్క గనిని స్వాధీనపరచుకొనును, తీసికొనును. అతడు ఆ గనినియొద్ద కొట్టబడుట లేదు (మూలభాషలో – గుడ్డు సొనను గిన్నెలో కొట్టి వేయించడం (battered) – తర్జుమాదారుడు); అతడు దానిని జయించి తీసికొనును; అతడు దానిని స్వాధీనపరచుకొనును. అది ఆయన సొంత శక్తియందు (చేయును – తర్జుమాదారుడు).

58. ఈ ఉదయం సజీవ దేవునియొక్క సంఘములో సమస్త రోగములనూ స్వస్థపరచు శక్తి యున్నది. సమస్త శోధనను అధిగమించు శక్తి సజీవ దేవుని సంఘములో ఉన్నది. పాపమును మార్చి దానిని విసిరివేసి, పరిశుద్ధాత్మ బాప్తిస్మము స్వీకరించు శక్తి ఈ ఉదయం సజీవ దేవునియొక్క సంఘపు స్వాధీనములో ఉన్నది. యేసు క్రీస్తుయొక్క సంఘములో, ''నా నామములో మీరేది అడిగిననూ అది మీకు యివ్వబడును. కొద్దికాలమైన తర్వాత లోకము (అ ... విత్తనము కాదు, తిరిగి జన్మించని విత్తనము) నన్నిక చూడదు. అయినా మీరు నన్ను చూచెదరు, ఏలయనగా నేను మీతో, యింకా చెప్పాలంటే మీ యందు యుగాంతము వరకూ ఉంటాను.'' ఏమిటి? ఆ రాజ సంతతి. ''నేను చేసిన క్రియలు మీరునూ చేసెదరు. నేను మీతో ఉన్నానని నేనే స్వయంగా రుజువుపరచుకొందును, ఏలయనగా నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడించును.'' ''అతడు తన శత్రువు యొక్క విత్తనమును స్వాధీనపరచుకొనును. అతడు... అతని సంతతి తన శత్రువు యొక్క గనిని స్వాధీనపరచుకొనును.'' అది ఏ గనినైనా అనవసరం, అది వ్యాధియైనా, శోధనైనా, పాపమైనా, అది ఏమైనప్పటికీ, అది జయించబడింది. మరియు అబ్రహాము యొక్క సంతతి దానిని స్వాధీనపరచుకున్నది.



59. యిప్పుడు మనం జయశాలికంటే ఎక్కువైయున్నామని తెలిసికొని ఈ ఉదయం మీరు సంతోషించుట లేదా, జయశాలికంటే ఎక్కువ. ఓ, దేనిగురించి పోరాడవల్సిన అవసరం లేదు. పోరాటము ముగిసినది; ఈల వేయబడినది; జెండా ఎగరవేయబడినది; మరియు ప్రతి పాపపు కుప్ప మధ్యలో, ప్రతి రోగపు గది మధ్యలో, ఒక జయశాలియైన యేసు క్రీస్తుయొక్క రక్తము ద్వారా ఆ పాత రాటుదేలిన శిలువ నాటబడినది. మనము చేయవల్సినదల్లా నమ్మటమే, చూసి బ్రతకటమే. ''నేను మీతో ఉంటాను; నేను రుజువు చేస్తాను. చివరి రోజుల్లో జనం వచ్చి, ''ఓ అదలా ఉండేది! అంటారు. కాని నేను మీతో ఉంటాను, నేను ఈ భూమిమీద ఉన్నప్పుడు చేసిన అవే క్రియలు, నేను మీయందుండి అదే పనిచేస్తాను. అప్పుడు మీకు తెలియును. వారు నన్ను చూచెదరు. ఆ... నా ప్రజలు నన్ను చూచెదరు. అబ్రహాముయొక్క సంతతి నన్ను చూచును. వారు నన్ను తెలిసికొందురు. వారు నన్ను గుర్తుపట్టెదరు. వాళ్ళు చేసినట్లుగానే యితరులు నన్ను బయెల్జెబూబని పిలిచెదరు, కాని నేను మీతో ఉండుట వలన మీరు నన్ను తెలిసికొందురు. మీరు నన్ను చూచెదరు, మీ కళ్ళతో నన్ను చూచెదరు. నేను యుగాంతము వరకూ మీతో ఉండుట వలన మీరు నన్ను చూచెదరు. నేను చేయుచున్న యివే క్రియలు నాయందు విశ్వాసముంచు వాడునూ చేయును.'' అదే రకమైన పని.

60. మరియు ఈ రోజు, నిలబడి జయించుటను చూసే భాగ్యము, సజీవ దేవునియొక్క సంఘానికున్నది; పునరుత్థానుడైన యేసు క్రీస్తు, సజీవ దేవునియొక్క కుమారుడు, తన సంఘములో జీవించుచూ, యిప్పుడు నిలబడి, ఆయన చేసిన అదే పనిని మరలా చేయటం. అప్పుడూ మనం ప్రతి శత్రువుయొక్క గనినీ స్వాధీపరచుకొందుము.

61. నా సహోదరుడా, ఈ ఉదయం నీకొక శత్రువు ఉన్నట్లయితే, కేపలం.... నీవు అబ్రహాముయొక్క సంతతివైతే, యిది విన్న తర్వాత, ఆ గనినిని నీ ఎదుట ఉంచగల్గినన్ని దెయ్యములు పాతాళంలో లేవు. అది తెరచుకొనును. అది ఏదైనా నాకసపసరం; నువ్వు వాగ్దానము నొందిన సంతతిగా అక్కడికి నడిచి వెళ్ళి, ''దీనిని నాకొరకు నేను స్వతంత్రించు కొనుచున్నాను. యిది నాది, ఎందుకంటే యేసును తిరిగి లేపెదననీ, యేసు ద్వారా దీనిని నేను జయించెదననీ దేవుడు వాగ్దానము చేసెను; మరియు నేను ఆ జయశాలియైన యేసు క్రీస్తు నామములో వస్తున్నాను. వెనుకడుగెయ్; ఈ త్రోవగుండా నేను వెళ్తున్నాను,'' అని చెప్పు. ఆమేన్. ''అతడు శత్రువుయొక్క గనినిని స్వాధీనపరచుకొనును.'' అయితే ప్రభువైన యేసుయొక్క రక్తంతో కప్పబడి, నీ కేడెము మెరుస్తుండగా, నీ భుజములు వెనక్కి చాచి అక్కడ నిలబడు – శత్రువు దానిని గుర్తిస్తాడు.

62. మీ అవసరత ఉన్నట్లైతే, మనము ప్రార్థించుచుండగా ఆయనతో మాట్లాడండి. ఈ ఉదయం యిక్కడ ఉన్నవారలారా, మీ తలలు వంచియుండగా, మీకేదైనా